TPLA125B117

i

పశువైద్య గ్రంథమాల 5 వ పుష్పము

శస్త్రవైద్యము

గ్రంథకర్త:

"అభినవ సహదేవ" ఆయుర్వేద పశువైద్యాచార్య, వైద్యకళా విభూషణ, పశువైద్యగ్రంథమాల, ఆయుర్వేద పశుచికిత్సాలయ సంస్థాపకులు, ఆంధ్ర జాతీయ పశువైద్య విద్యాపీఠ ప్రెసిడెంటు, ఆంధ్ర జాతీయ పశువైద్య కళాశాలప్రిన్సిపాల్ నగు,

డాక్టర్ యేజెళ్ల శ్రీరాములు చౌదరి,

A. V. L. M. & S., A. M. B. & B.S.

అంగలూరు, కృష్ణాజిల్లా.

1937

సర్వస్వామ్యసంకలితము] [వెల రు 1-0-0.

బెజవాడ:
ఆంధ్రగ్రంథాలయముద్రాక్షరశాలయందు
ముద్రింపబడియె.

గ్రంథకర్త:
“అభినవసహదేవ”
యేజెళ్ల శ్రీరాములుచౌదరి

ప్రముఖులఅభిప్రాయములు

శ్రీరాములుచౌదరిగారి పశుసేవను గూర్చి చేయుచున్న కృషికి నేను మిక్కిలి సంతసించుచున్నాను. వీరు సామాన్యఆపరేషన్సు, ఔషధములిచ్చుట కూడ చేయుచున్నారు. అంటువ్యాధులవిషయమై రైతులకు బోధించుచున్నారు. నోరులేనిపశువులకు మిగుల కష్టించియు, మిక్కిలి యుత్సాహముతో సేవజేయుచున్నారు. ఎట్టి ప్రోత్సాహమునకైనను అర్హులు.

(సం) సి. వి. రత్నం,
కృష్ణా గుంటూరు జిల్లా వెటరినరీ ఆఫీసర్.

చౌదరిగారిచే స్థాపింపబడిన ఆయుర్వేదపశుచికిత్సాలయమును సందర్శించితిని. చికిత్సలవిషయమై చాల తృప్తికరముగా నున్నది. పశుసంరక్షణవిషయమై వీరు తీసికొనుచున్న శ్రద్ధ అపారము. ఎట్టిప్రోత్సాహమునకైనను అర్హులు.

(సం) కె. బి. నటేశయ్యారు,
జిల్లా పశువైద్యఆఫీసర్.

శ్రీరాములుగారి చికిత్సాలయమును చూచితిని. ఇది క్రమపద్ధతిని అభివృద్ధిజెందుచున్నది. మూగజీవులకు వీరొసంగురక్షణ మిగులప్రశంసనీయము. ఆయుర్వేదపశువైద్యగ్రంథములు వ్రాసి తత్సంబంధమైన వైద్యమును వీరు అభివృద్ధిపరచిరి. అన్ని ప్రాంతములవారు తగినసహాయము చేయుదురు గాక.

(సం) ఆర్. వీరాస్వామి,
వెటరినరీ అసిస్టెంటు సర్జన్.

చౌదరిగారు ఆయుర్వేదౌషధములచేతనే చికిత్సలు చేయుచున్నారు. పశువైద్యశాస్త్రమునందు అనుభవము పొందినవారై తదితరజిల్లాలనుండి రాబడిన విద్యార్థులకు బోధించుచున్నారు. ఈ సంవత్సరము గవర్నమెంటు వారిచే రిజిస్టరు చేయబడినందువలననే చాలమంది విద్యార్థులు విద్య నభ్యసించుచున్నారని తెల్పుట సంతోషము. అంటువ్యాధులయందు కూడ వీరికి పరిచయము కలదు.

కె. యం. పేరనన్,
వెటరినరీ అసిస్టెంటు సర్జన్.

శ్రీరాములుచౌదరిగారిచే నడుపబడుచున్న నిఖిలాంధ్రాయుర్వేద పశువైద్యకళాశాలను, పశుచికిత్సాలయమును చూచి మేము చాలఆనంద పడుచున్నాము. కాలేజీలో చాలమందివిద్యార్థు లున్నారు. వీరిని ఆయుర్వేద పశువైద్యపద్ధతులమీద తర్బీతుచేయుచున్నారు. చౌదరిగారు చికిత్సలు చక్కగా చేయుచున్నారు. ఎట్టిప్రోత్సాహమునకైనను అర్హులు.

యన్. వి. శ్రీధరరావు,
వెటరినరీ సర్జన్, జి. యం. వి. సి.
యస్. శ్రీనివాసరావు,
మ్యునిసిపల్ వెటరినరీ అసిస్టెంటు సర్జన్.

చౌదరిగారిచే స్థాపింపబడిన చికిత్సాలయము చూచితిని. నవీనపద్ధతులతో నడిపింపబడుచూ నోరులేని వేలకొలదిజంతువులను రక్షించుచున్న నూతనోద్యమము. ప్రశంసార్హమగు వారి యుద్యమము జయముగాంచు గాక.

కె. గురుమూర్తి,
అగ్రికల్చర్ డిమాన్‌స్ట్రేటరు.

శ్రీరాములుచౌదరిగారిచే నడుపబడుచున్న పశుచికిత్సాలయమును, పశువైద్యకళాశాలను దర్శించితిమి. ఆంధ్రదేశములో నేగాక రాజధానిలో కూడ వేరొకసంస్థ లేదు. వీరపట్టుదల, మేధాశక్తి అపూర్వము. ఇట్టి సంస్థలను ఆధారము చేసికొనినగాని గ్రామపునరుద్ధారణకు మనరాజకీయవేత్తలు పెద్దలు పడుశ్రమ పరిపూర్ణఫలమునొందదు. ఈ సంస్థ అన్నివిధముల అభివృద్ధిజెందుగాక అనికూడ అభిప్రాయము.

వి. బుధవేశ్వరరావు,
డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్,
2 వ సర్కిల్, గుంటూరు.

యస్. శివరామపాత్రో,
అగ్రికల్చర్ ఆఫీసర్.

చౌదరిగారి కళాశాల, చికిత్సాలయములను చూచితిని. వారుచేయుచున్నపని చాల అత్యద్భుతముగానున్నది. గ్రామపునర్నిర్మాణమునకు దగినటుల ఈసంస్థలు పనిచేయుచున్నవి. వీరు దిగ్విజయమును పొందుదురుగాక.

చంద్రశేఖరం,
డిప్యూటీరిజస్ట్రార్
కో-ఆపరేటివ్ సొసయిటీస్.

చౌదరిగారి చికిత్సాలయము పరిశీలించితిమి. పశుసంరక్షణవిషయమై చౌదరిగారు అనేకరీతులుగా చాల శ్రద్ధతీసికొనుచున్నందులకు మేమెంతయు సంతసించుచున్నాము.

డి. సదాశివరెడ్డి,
మదాసుప్రెసిడెన్సీ డిప్యూటీ ఎడ్యుకేషనల్ డైరెక్టర్.

యం. అబ్దుల్ ఆలీ,
కృష్ణాజిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసర్.

ఆయుర్వేదపశువైద్యమునందు దీమాత్రిపుకృషి మిత్రుడుసల్పుచుండుట యెంతో ప్రీతికరమైనవిషయము. వీరొసగు పశువైద్యవాఙ్మయము ఆంధ్రదేశమునకును, రైతులకును మిగుల ప్రయోజనమైనది.

బి. రామయ్య,
ఎ. డిమాన్‌స్ట్రేటర్.

ఆంధ్రదేశములో ఆయుర్వేద పశుచికిత్సాలయములుగాని, ఆయుర్వేద పశువైద్య కళాశాలలుగాని సరియైన ఆయుర్వేద పశువైద్య గ్రంథములుగాని యింతవరకు లేవనియే చెప్పవచ్చును. ఇట్టి సమయములో "అభినవ సహదేవ" శ్రీరాములు చౌదరిగారు పై సంస్థలను తన స్వయంకృషిచే వృద్ధిలోనికి తీసికొనివచ్చుచున్నందులకు ఆంధ్రదేశములోనున్న ప్రజలందరు గర్వింపతగిన విషయము. వీరి కాలేజికూడ చాల వృద్ధిలోనున్నది. స్థానిక సంస్థలుకూడ స్టయిపెండ్సుయిచ్చి విద్యార్థులను ఈ కాలేజికి పంపుచున్నారనిన ఆంధ్రదేశమున కెంతలాభముగలదో చదువరులే గ్రహించుదురుగాక. ఇంకను తరగతులవారీగా 20 పశువైద్యగ్రంథములువ్రాసినారంటే ఎంతగొప్పమేధావంతులో పాఠకులే గ్రహించుదురుగాక. వీరి గ్రంథములు త్వరలో అప్రూవ్ చేయించి అన్నిపాఠశాలలలోను పెట్టించిన చాల ఉపయోగకరముగానుండును. నూతనముగావచ్చిన కాంగ్రెసుమంత్రులు ఈ కళాశాలను రికగ్నయిజు చేయించి అన్ని ఫిర్కాలలోను ఈ ఆయుర్వేద పశువైద్యమును వ్యాపింపజేయగలరని నా నమ్మిక.

ఎ. వి. రామలింగపాట్నాయక్,
యం. బి. బి. యస్.

డాక్టరుగారి స్వగృహమున ఒక పెద్దహాలులో పశుచికిత్సాలయము స్థాపించబడి వివిధపరికరములచే సమకూర్చబడియున్నది. పేదలనక భాగ్యవంతులనక అందరికి నుచితముగా చికిత్సలుచేయు ఇట్టి సంస్థ మరెచ్చటను లేదు. ఔషధములు తయారుచేయుటయేగాక డాక్టర్‌గారు పశురోగములను, దేహతత్వములను బోధపరచుటకు అనేకపటములు, చిత్రపటములు కూడ తయారుచేసినారు. పశువైద్యశాస్త్రమునందు శిక్షను గఱుపుటకై

ఆయుర్వేద పశువైద్యకళాశాలను గూడ వీరు నడుపుచున్నారు. ఈ సంస్థ యెంత ప్రజాదరణమును బడసినదో ఇతర జిల్లాలనుండి ఈ కళాశాలలో జేరుటకు వచ్చినవారివలన తెలియుచున్నది. పదునొకండవ కమ్మ మహాజన సభయందు చౌదరిగారి సేవకై మెచ్చి వారిని "అభినవసహదేవ" అను బిరుదముచే బహూకరించిరి. ఈ బిరుదమునకు వీరెంతయు అర్హులు. వీరు పశువైద్యమునందు చేసిన కృషి, సేవయు, మంత్రులు, జిల్లాబోర్డు అధ్యక్షులు, గవర్నమెంటు పశువైద్య ఉద్యోగస్థులు, పెద్దపెద్ద భూస్వాములు మున్నగువారిచేత పొగడ్తగాంచినవి. పశువైద్యమునందు పురాతనపద్ధతు లన్నియు మార్చి ఆధునికపద్ధతులపై వైద్యము చేయు ఇట్టి డాక్టరుగా రుండుట మన మెంతయు గర్వించవలసిన విషయము.

చౌదరిగారి గ్రంథములను, ప్రతిగ్రామ పాఠశాల పుస్తకభాండాగారమునకు, ప్రతిఆయుర్వేద చికిత్సాలయమునకు సప్లయిచేయుటవలన స్థానికసంస్థలుచేయు అమూల్యసేవకు మేరలేదని మదరాసు శాసనసభాధ్యక్షులగు గౌ॥ బి॥ రామచంద్రారెడ్డిగారు వెల్లడించిన అభిప్రాయముతో నేనును పూర్తిగా ఏకీభవింతును. చౌదరిగారి ఉత్కృష్టసేవకై వారి నభినందించుచు వారి సంస్థాభ్యుదయమునకై నేను కోరుచున్నాను.

వి. సత్యనారాయణ,
తహశ్శీల్దారు, గుడివాడ.

ఈ చికిత్సాలయము నెంత ప్రోత్సహించిన అంతమేలు. ఆధునిక పద్ధతులతో నడుపబడుచున్నది. అంటువ్యాధుల నివారింపగలశక్తి ఈ చికిత్సాలయమునందు గలదు. ఈసంస్థ జయప్రదముగా సాగుగాక.

శ్రీ రాజారావు,
తహశ్శీల్దారు, గుడివాడ.

నేడుదయమున అంగలూరులో నెలకొల్పబడిన ఆయుర్వేద పశు చికిత్సాలయమును చూడగలిగినందులకు చాల ఆనందించుచున్నాను. ఈ సంస్థవిషయమై చౌదరిగారు చాల శ్రద్ధవహించుచున్నారు. వీరి పరిశ్రమ ఫలించి యీ సంస్థ మరికొన్నిటికి ఆదర్శప్రాయమై చిరస్థాయిగా వెలయుచు లోకల్ బోర్డులయొక్కయు, భూస్వాములయొక్కయు సహాయమునకు ప్రథమార్హమై యుండును.

యన్. నరసింహరాజు,

తహశ్శీల్ దారు, గుడివాడ.

శ్రీరాములుచౌదరిగారు మూగజీవులకు ఆయుర్వేద పద్ధతులతో చికిత్స చేయుచున్నందులకు సంతోషించుచున్నాను. కొందరు విద్యార్థులు వారు స్థాపించిన పాఠశాలలో తర్ఫీయదగుచున్నారు. త్వరలో గవర్నమెంటువారు రికగ్నయిజు చేయుట మంచిది.

సి. హెచ్. వెంకటేశం,

డిప్యూటీ యిన్ స్పెక్టరు అఫ్ స్కూల్సు.

రైతులక్షేమమునకై, వారిపాడిపంటలవృద్ధికై వారి గడపలపనిమికై, వారి స్త్రీలహృదయవికాసమునకై యుపయోగపడు ఈ పశువైద్యచింతామణిని తుద కిప్పటికైనను మన చౌదరిగారు ఈ రూపముగా నిచ్చినందులకు సంతసము.

ప్రొఫెసర్, జి. రంగనాయకులు,

బి. లిట్. (అక్సుఫర్డు), యం. యల్. ఎ.

శ్రీరాములుచౌదరిగారు ఆదర్శప్రాయమగు వైద్యశాలను స్థాపించి స్వయముగ నెల్లరకు దగు అనుభవముల విశదపఱచి ఆంధ్రదేశమున కాదర్శకు డాయె ననుటలో నతిశయోక్తి లేదు.

కల్లూరి చంద్రమౌళి,

బి. యస్, సి. (వ్యవ), బర్డిన్, యం. యల్. ఏ.

శ్రీకృష్ణాజిల్లాబోర్డువారు యీ ఆయుర్వేద పశు చికిత్సాలయ సంస్థకు రు 500-0-0 విరాళమొసంగుట చాలసంతోషమైన విషయము. ఈవిరాళము ప్రతిసంవత్సరము నొసంగబడునని నేను తలంచెదను. గవర్నమెంటువారు యిటువంటి సంస్థలకు యెల్లకాలము కొంత ధనసహాయమును చేయుట చాలసమంజసము. ఈసంస్థ జయప్రదముగా సాగుచుండుగాక.

పి. వి. నారాయణ,
డెలిగేటు ప్రెసిడెంటు, కృష్ణాజిల్లాబోర్డు.

రైతాభ్యుదయముకొరకు స్థాపించిన పశుచికిత్సాలయమును గూర్చియు వారినిర్మలత్వమును, నిష్పాక్షికత్వమును గూర్చియు వచించుటకు, గుణగ్రహణము చేయుటకు నెంతయు ఆనందించుచున్నాను. వీరు నడుపుచున్న పశువైద్యశాల కడుశుభ్రముగ నున్నది. మందులకొదువయుండదు. వారి వైద్యశాల రిజస్టరు వారికున్న పలుకుబడిని, ప్రతిదినము వ్యాధినివారణార్థము వచ్చు పశువులసంఖ్యను, స్పష్టముగా సూచించుచున్నది.

వర్జూర్ ఆశేషమ్,
జిల్లా ఆరోగ్య శాఖాధికారి.

ఆయుర్వేదశాస్త్రపద్ధతిని శ్రీ చౌదరిగారు పశువులకు చేయుచున్న సేవ ప్రశంసనీయము. ప్రభుత్వమువారును స్థానికసంస్థలును సర్వవిధముల సహాయపడి యీఉద్యమమును ప్రోత్సహించుట అవసరము. అందుకు ఈచికిత్సాలయము అర్హతపొందినది. సర్వేశ్వరుడున్ను ఆశీర్వదించుగాక.

తుర్లపాటి వెంకటేశ్వరరావు,
బారిష్టర్, జిల్లాబోర్డుమెంబరు.

వి. కనకబాపయ్య,
అడ్వకేటు.

వి. రామకోటయ్య,
బి. ఎ., బి. యల్.

లింగం వీరభద్రయ్యగారు, బి. ఏ. (ఆక్సుఫర్డు) బ్యారిష్టర్.

మనదేశము వ్యవసాయముమీద చాలవర కాధారపడియున్నది. రైతులకు పశువులుమూలము. కొన్ని సంవత్సరములనుండి వ్యవసాయమున కాధారభూతమైన పశువులను తగినట్లుగ పోషించుటయు జరుగుటలేదు. శ్రీయుత యేజెళ్ళ శ్రీరాములు చౌదరిగారు పశువుల సంరక్షణకు తగిన విద్యను సంపాదించి పుస్తకములరూపమునను తమ వైద్యశాల మూలమునను రైతులకు సాయపడుచుండుట మిక్కిలి ప్రశంసాపాత్రము. రైతుబిడ్డలగు వీరు రైతునకు ప్రాణాధారమువంటి పశువుల సంరక్షణకు పూనుకొనుట మిక్కిలి సమంజసము. వీరి పరిశ్రమ అభివృద్ధిలోనికి వచ్చుగాక యని ఆశపడుచున్నాను.

యస్. నరసింహారావుపంతులుగారు, డిప్యూటి యిన్స్పెక్టరు, గుడివాడ రేంజి.

నేను శ్రీయుత యేజెళ్ళ శ్రీరాములుచౌదరిగారి ఆయుర్వేద పశువైద్యశాలను, వారిచే రచియింపబడిన పలు పశువైద్యగ్రంథములను చూచితిని. వీరు అనుభవ వైద్యము చేతనే యింత యున్నతదశకు రాగలిగిరి. వీరు చేయుపని, కృషి, సేవ యెంతయు నుపయోగార్థమైనవి. ప్రశంసార్హము. వీరికృషి నిర్విఘ్నముగా జయప్రదముగా ఫలించుగాకయని నమ్ముచున్నాను.

శ్రీ శ్రీ శ్రీ రాజా యం. వి. అప్పారావుబహద్దరు ఉయ్యూరు జమీాందారుగారును, శ్రీ శ్రీ శ్రీ రాజా శివరామప్రసాద్ బహద్దర్ చల్లపల్లి జమీాందారుగారును, శ్రీ శ్రీ శ్రీ శ్రీమన్నారాయణ అప్పారావు బహద్దరు గొల్లపల్లి జమీాందారుగారును ఈవిధముగా తెలిపిరి.

మేమున్ను తదితర పెద్దమనుష్యులును కలిసి యీ ఆయుర్వేద పశు చికిత్సాలయ సంస్థను పరిశీలించితిమి. డాక్టరు శ్రీరాములుగారి ప్రయత్న మెంతయు పొగడదగియున్నది. డాక్టరుగారు మిగుల శేముషీ ధురంధరులు. వీరు నిజముగ నీ విషయమునందు జయము పొందుదురని మా యాశయము.

యం. నరసింహారావుగారు, కృష్ణాజిల్లాబోర్డు ఎడ్యుకేషనల్ ప్రెసిడెంటు, జిల్లాబోర్డు మెంబరు.

డాక్టరు యేజెళ్ల శ్రీరాములు చౌదరిగారిచే స్థాపింపబడి పోషింపబడుచున్న పశుచికిత్సాలయమును సందర్శించితిని. ఈ సంస్థతరపున శ్రీరాములుగారిచే ప్రచురింపబడు గ్రంథములు కృషీవలుల కెంతో యుపయుక్తమైయున్నవి. డాక్టరుగారి సహజమగు బుద్ధికుశలతయును, స్వానుభవమును వారిని మిగుల జనసమ్మతునిగా నొనరించినవి. జిల్లాతాలూకా బోర్డుల సహాయమునను జనాదరణమునను వారి పశుచికిత్సాలయ సంస్థ యభివృద్ధిలోనికి రాగలదు.

శ్రీయుత యేజెళ్ళ శ్రీరాములుచౌదరిగారు "అనుభవ పశువైద్య చింతామణి" యను గ్రంథమును రచించి వైద్యవాఙ్మయమునకే కాక ఆంధ్రదేశములోని రయితు సముదాయమున కత్యంతమగు మేలొనగూర్చిరి. కలకాలము ప్రేమపూరితమైన కృతజ్ఞతా పాశములతో రయితువర్గమును గట్టివైచుకొనిరి. అనుభవమువలన సంపాదించిన జ్ఞానమును వారు కొంత కాలముగ వార్తాపత్రికల మూలముననను, ఇంతకుబూర్వమే వెలువడిన కొన్ని గ్రంథముల మూలముననను బ్రచురపరచిరి. పశుచికిత్సయందు వీరి కెంత యభిలాషకలదో, రయితుల కా జ్ఞానమును బోధించుటయందును, అంత యుత్సాహము కల దనుటకు ఈ గ్రంథరచనప్రయత్నములవలన గల్గిన శాశ్వతోపయోగమే తార్కాణము. గ్రంథముయొక్క ప్రాశస్త్యము, ఉపయోగము పరికించినంతటనే విదితమగును.

అచ్చటచ్చట గ్రామవాసులలో నుండిన పశు చికిత్సకులు పూర్వాచారములవలన గలిగిన మౌఢ్యముచేత స్వకీయానుభవ విజ్ఞానమును లోకమున కుపయుక్తమగురూపమున శాశ్వత మొనర్పక ఆత్మకుటుంబపోషణమే పరమార్థముగా నెంచి, అర్థసంగ్రహణమే విజ్ఞానసంపాదనమునకు పర్యవసానమని తలంచి, తద్విజ్ఞానమును గుప్తపఱచి మరణించుటచే, అనేక చికిత్సకుల యనుభవలాభము భరతఖండమునకు మఱుగైపోయెను. అట్టి యనుభవమును గ్రంథస్థ మొనర్చుటకు వలయు భాషాపరిచయాభావమువలన కొంత విజ్ఞానము నిరుపయోగమై శైథిల్యమునుబొందెను.

మన దేశమున పశుగణ మెక్కుడుగా గలదు. రయితులసంఖ్యయు చాల గలదు. ఒక చికిత్సకుని స్వాయముగ బోషింపగల పశుగణమును పెంచెడి పెద్దరయితు లెవ్వరును గానరారు. ఒకటి రెండెద్దులను గలిగిన రయితుల సంఖ్యయే యెక్కువగా గలదు. అట్టివారు తమ పశువులకు ధర్మచికిత్స చేయించుకొన గలవారలేగాని ద్రవ్యమొసంగి వైద్యుని పోషణము నకు దోడ్పడువా రరుదు. విపరీతమైన వెలలకు పశువులను కొనుటకు వాడుకపడినట్లు, కొన్నిరూకలిచ్చి వానికి చికిత్స చేయించుకొనుట కింకను రయితులు చక్కగనలవాటు పడలేదు. అదియును గాక ప్రభుత్వమువారిచే నియమింపబడిన "వెటరినరీ" వైద్యుల సంఖ్య మిక్కిలి కొంచెముగా

నుండుటచే వారి వలన నుపయోగము రయితుల కందరికిని అందుబాటులో లేదు. ఉన్నచోటులందును అట్టి వైద్యమునకు ప్రోత్సాహము కలుగకున్నది. "వెటరినరీ" వైద్యము కేవలము హైందవపద్ధతికి విరోధమయినదనియు, అందువలన నిరుపయోగ మయినదనియు ననేకులకు భ్రమ యింకను గలదు.

ఈ పరిస్థితులను చక్కబఱచుటకు గాబోలు ఆంధ్రరయితు లెక్కువగా లాభపడుటకో యన శ్రీరాములు చౌదరిగారిని శ్రీరామచంద్రు డీ గ్రంథరచనకు బ్రోత్సాహపరచెను. ఈ గ్రంథము యొక్క యుపయోగము త్వరలో నాంధ్రదేశమునకు అంధ్రరయితునకు వ్యక్తపడుననుట నిస్సందేహము. ఇయ్యది ప్రతి రయితువద్ద నుండతగినది. ప్రతి గ్రామపాఠశాల పుస్తక భాండాగారములో నుండి స్థానికసంఘములు రయితుసంఘమునకు దోడ్పడుట యవసరము. ప్రతి గ్రామోద్యోగ కార్యస్థానమునందు చౌదరిగారి గ్రంథముల నుంచి రయితులు కోరినప్పడు చదువుకొనుట కనువేర్పరచినచో ప్రభుత్వమువారును రయితుల కృతజ్ఞతకు బాత్రు లయ్యెదరు.

ప్రతి ధర్మాయుర్వేద వైద్యశాలకును స్థానికసంఘము లీ గ్రంథములను సరఫరా చేయుట యుచితము. చౌదరిగారిప్రయత్నమునకు ఫలము రయితు లందరకు ఈ గ్రంథము అందుబాటులో నుండుటయే. వారి గ్రంథములను గల గ్రామ గ్రంథాలయములు రయితులకు మఱింత యుపయోగకారులుగ నుండగలవు.

శ్రీయుత శ్రీరాములుచౌదరిగారికి ఆయురారోగ్యములను దైవము ప్రసాదించి యింక నిట్టి యనుభవచికిత్స గ్రంథములను రచించుటకు ధీసంపదలను గల్గించి దీవించుగాత.

మదరాసు. } బెజవాడ రామచంద్రారెడ్డి, బి. ఏ.,
యస్సు ప్రెసిడెంటు, మదరాసు లెజిస్లేటివ్ కౌన్సిలు

శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామప్రసాద్ బహద్దర్ జమీాందారుగారు, యం. యల్. ఎ., చల్లపల్లిరాజావారు, కృష్ణాజిల్లాబోర్డు ప్రెసిడెంటు.

పశుసంరక్షణ.

పశుసంతతిని రక్షించుట సాధారణమైన పనిగాదు. పసిబిడ్డలవలెనే నోరులేని పశువులకష్టములనుగూడ వేయికండ్లతో విచారించి కాపాడుకొనవలయును. దానిలో ప్రభుత్వమున కెంతయో బాధ్యతకలదు. ప్రభుత్వమువారుగూడ పశువైద్యాలయములను స్థాపించి రైతులకు సాహాయము చేయుచున్నారు. కాని ఆ వైద్యసహాయ్యము చాలక రైతులు పల్లెటూళ్ళలో చేయబడుచున్న రాక్షసవైద్యముతో తృప్తిపడుచున్నారు. ఈ పద్ధతిని మాన్పించి మానవులవలెనే పశువులనుగూడ సక్రమవైద్యమున సంరక్షించుట ప్రభుత్వమునకును, ప్రజలకును ధర్మమై యున్నది.

శ్రీరాములుచౌదరిగారి కృషి.

ఈ సత్కార్యమునకు శ్రీయుతులు యేజెళ్ల శ్రీరాములు చౌదరిగారు ముందంజ వేయుట మెచ్చుకొనదగియున్నది. పశువైద్యము వంశపరంపరగా వారికి వచ్చినధనము. వ్యక్తిగతముగా చేయుచున్న వైద్యసాహాయ్యమే గాక ప్రత్యేకముగా నీ వైద్యశాలను స్థాపించి తద్వారా వారు కావించిన సేవ అపారము. ఈచికిత్సాలయ ప్రయోజనముల గమనించియే కృష్ణాజిల్లాబోర్డువారు దీనికి కొంతగ్రాంటును మంజూరు చేసియుండిరి. ఈవైద్యాలయము ప్రారంభింపబడినది మొదలు నేటివరకు జరిపిన సేవను పెక్కురు శాస్త్రవేత్తలు, ప్రభుత్వోద్యోగులు మెచ్చుకొనియున్నారు. ఇచట అయుర్వేద చికిత్సయేగాక ఆంగ్లేయవైద్యమును, శస్త్రచికిత్సయు గూడ చేయబడుట గమనింపతగియున్నది. అందువలన రైతులందరు నీవైద్యాలయమును శ్రద్ధగా పోషించుకొనవలయును. మరియును ఇట్టి వైద్యాలయములు ఫిర్కా కొకటిచొప్పున, అధమపక్షము

తాలూకా కొక్కటివంతునయైనను స్థాపించుకొని దానివలన తమ పశుగణమును రక్షించుకొనవలయును.

సాహసము మాత్రము సాహాయ్యముగా ప్రారంభింపబడి నేడొక యమోఘ సంస్థగా తయారయిన యీ ఆయుర్వేద పశుచికిత్సాలయము ప్రజాప్రభుత్వముల ఆదరణమును బడసి ఇంతకంటెను మహత్తరముగా రైతు సేవ చేయగలదని ఆశించుచూ విరమించుచున్నాను.

శ్రీ యేజెళ్ళ శ్రీరాములుగారు చేయుచున్న పనిని, వారికళాశాలను చూచి అమితానందము పొందిని. ఏవైద్యకళాశాలలోనూ చదువక పెద్దగ్రంథములను చదువుటకు కావలసినంత సామాన్యవిద్యను పాఠశాలలో చదువక స్వయంకృషివలన యింతవిద్యను గడించుట సామాన్యమైన పనిగాదు. విద్యను సంపాదించుటయేగాక దానిని మరలపల్లెలలో విశేష విద్యావంతులుగాని యువకులను చేరదీసి తమవలెనే వారినిగూడ తయారుచేయ నెంచుట స్తోత్రార్హమైనపని. అందులోను నోరులేని పశువులకు సేవచేయ నెంచుటకంటె వుత్తమమైన కార్యము మరొకటిలేదని నాయుద్దేశము. వారి జీవితమునుండి వారుచేయుచున్న పనినుండి సామాన్యజనులు గుణపాఠమును నేర్చుకొనుటయేగాక ప్రభుత్వముగూడ విద్యావిధానమును తయారు చేయుటలోకూడ వీరినుండి నేర్చుకొనవలసినది చాలయున్నదని నొక్కిచెప్పవచ్చును. ఈశ్వరుడు వారికృషికి సర్వవిధముల తోడ్పడుగాక యని కోరెదను.

తల్లాప్రగడ నరసింహాశర్మ,
ఆనంద నికేతనం, చాగల్లు ఆశ్రమము, ప. గోదావరిజిల్లా.

శ్రీయుత యేజెళ్ళ శ్రీరాములుగారిచే నడుపబడుచున్న విద్యాలయమును చూచితిని. వీ రీపాఠశాలను నాల్గు సంవత్సరములనుండి నడుపుచుండిరి వీరి విద్యార్థులు పలుతావుల వైద్యాలయముల స్థాపించి ప్రశంశనీయముగ పశుచికిత్సలు చేయుచుండిరి. పశుపోషణనుగూర్చి, వుపన్యాసములతో మాత్రం ప్రొద్దుపుచ్చుచు తగినంతగ పశువైద్యసహాయమును ప్రభుత్వమువారు చేయుటలేదను సంగతులు నిర్వివాదమైనది. అట్టి లోటును పూర్తిచేయుటకు శ్రీ చౌదరిగారు ప్రయత్నించుచున్నందుకు నేను వారిని ప్రశంసించుచున్నాను. యీ విద్యాలయమున శిక్షణము చెందిన విద్యార్థులచే వైద్యాలయముల నేర్పాటుచేసి తగిన ప్రోత్సాహమును చేయ ఆంధ్రులను హెచ్చరించుచున్నాను.

గొట్టిపాటి బ్రహ్మయ్య,
ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యదర్శి.

శ్రీయుత యేజెళ్ల శ్రీరాములుగారిచే నడుపబడుచుండిన ఆయుర్వేద వెటరినరీ డిస్పెన్సరీని గాంచి ముదంబందితిని. అనేక పశురోగములను కుదుర్చుచు శ్రీరాములుచౌదరిగారు ఖ్యాతివహించి యుండిరి. వీరు పశువులపాలిట దైవమని చెప్పవచ్చును. వీరు పశువ్యాధులను గూర్చియు, వాటినినివారణ మార్గములను గూర్చియు, పత్రికలకు వ్యాసములు వ్రాయుచు, తద్వారా పశుచికిత్సామార్గములను లోకులకు వెల్లడిచేయుచు దేశోపకారులగుచున్నారు. యీ వైద్యము తమలోనే యంతమొందకుండ దేశమున విరివిగ వ్యాపించులాగున పాఠశాల నొకదానిని సాగించుచు, విద్యార్థులనుగూడ నీ విద్యయందు తయారుచేయుచు, నీ వైద్యమును నలుదెసల వ్యాపింపజేయు తలంపుగలిగి చక్కని కృషి చేయుచున్నారు. పైగా నీ వైద్యమును గురించి పెక్కుగ్రంథముల రచించియుండిరి. వీరి యుద్యమములన్నిటికి జయమును గోరుచు, జయమొసంగ భగవంతుని ప్రార్థించుచున్నాను.

కొడాలి శివరామకృష్ణారావు,
ఆంధ్రపత్రిక సహాయ సంపాదకుడు.

పశువైద్య గ్రంథమాల, అంగలూరు (కృష్ణాజిల్లా).

ఈ దిగువచూపించు పశువైద్య గ్రంథములన్నియు నూతన విధానతో ప్రకటింపబడెను. ఆయుర్వేదపశువైద్య కళాశాల విద్యార్థులకును, యివేటు పరీక్షలకు హాజరగువారికిని, రైతుసోదరులకు, గ్రామములలో టువైద్యము చేయుపశువైద్యులకు, అన్ని గ్రామ పంచాయతీలకు, పుస్తక ండాగారములకు, కో-అపరేటివ్ సొసయిటీలకు, ఆయుర్వేద వైద్య శాలలకు అనుకూలమగునటుల తేలికభాషలో ప్రతిప్రయిమరీ విద్యార్థికి అర్థమగునటుల ప్రకటింపబడెను. ఈ దిగువ గ్రంథములన్నియు ఒకేసారి తెప్పించుకొనువారికి రు 10-0-0 లకే ఈయబడును.

1	అనుభవ పశువైద్య చింతామణి	1- 8-0
2	ద్రవ్యజ్ఞానము	0-12-0
3	ఆంగ్లేయ పశువైద్య వస్తుగుణదీపిక	0-12-0
4	శస్త్రచికిత్స	1- 0-0
5	అంటువ్యాధులు	1- 0-0
6	నేత్రచికిత్స	0- 8-0
7	ప్రసవతంత్రము	0-12-0
8	వత్సభృత్యము	0-12-0
9	విషతంత్రము	0- 8-0
10	పాడిపరిశ్రమ	0-12-0
11	రాక్షసవైద్యము	0- 8-0
12	పశుజాతులు	0- 8-0
13	పశుగ్రాసము	0-12-0
14	ప్రాచీనపశుసంరక్షణ	0- 8-0
15	పశురోగ విజ్ఞానము	0- 8-0
16	భేషజకల్పము	0- 8-0
17	స్వస్థవృత్తము	0- 8-0
18	పశుచికిత్సాసారము	0-12-0
19	శారీరశాస్త్రము	0-12-0
20	పశుపరీక్ష	0- 8-0

ఆంధ్రజాతీయ పశువైద్య కళాశాల

(రిజస్టర్డు)

కొద్దికాలములో రికగ్నయిజు అగుటకు సిద్ధముగా నున్నది. ఈ సంవత్సరము ఆంధ్రజిల్లాలనుండి 40 మంది విద్యార్థులువచ్చి చదువుచున్నారు. ఇచ్చట తర్ఫీదై వెళ్లినవారికి స్థానికసంస్థలు విరివిగా గ్రాంటులనిచ్చుచున్నవి. కొన్నిజిల్లాబోర్డులు స్టయిపండ్లనిచ్చి మాకళాశాల ట్రియినింగునకు పంపుచున్నారు. ఇంకను ప్రయివేటు పరీక్షలుగలవు. పశువైద్యవిశారద, పశువైద్యప్రవీణ యను పరీక్షలు గలవు. ప్రాథమికోపాధ్యాయులకు, రైతుబిడ్డలకు, నిరుద్యోగులకు మంచిఅవకాశము. విషయములు తెలిసికొనగోరువారు ప్రాస్పెక్టసుకు వ్రాయుడు.

కళాశాల ప్రిన్సిపాల్,

అంగలూరు, (కృష్ణాజిల్లా.)

విజ్ఞప్తి

నేను సుమారు పదిసంవత్సరములక్రిందట ఆయుర్వేద పశుచికిత్సాలయమును ఆయుర్వేద పశువైద్య గ్రంథమాలను స్థాపించి అనుభవపూర్వకముగా నపుడపుడు పశువైద్య గ్రంథముల బ్రకటించుచు వార్తాపత్రికలలో వ్యాసములువ్రాయుచు నా శక్తికొలది పశుసేవ చేయుచున్నసంగతి తామెల్లరకును దెలిసియేయున్నది. నేను వ్రాసిన గ్రంథములనుబట్టియు, నాయొద్ద తరిబియతయిన వైద్యులద్వారాను, కరపత్రముల మూలకముగను ఆంధ్రదేశమందంతటను ఆయుర్వేద పశువైద్యమును వ్యాపింపజేసితిని.

మరియొక ముఖ్యవిషయమేమన నే నిప్పుడొక ఆంధ్ర జాతీయ పశువైద్య కళాశాలను స్థాపించి గవర్నమెంటువారిచే రిజష్టరు చేయించి యనేకమంది పశువైద్యులను తరిబియతు చేయుచున్నాడను. ఈకళాశాల ప్రభుత్వమువారివలన ద్వరలో రికగ్నైజు కానున్నది.

ప్రస్తుత కాలపరిస్థితులనుబట్టి రైతులకును విద్యార్థులకును తదితరులకును అర్థమగునటుల సులభశైలియందు ఇరువది పశువైద్య గ్రంథములను మాపశువైద్య గ్రంథమాలతరఫున బ్రకటించితిని. మా యాయుర్వేద పశువైద్య గ్రంథమాలయందు వెల్వడిన గ్రంథరాజములం దిదియు నొక్కటి. ఇయ్యది

పశుధనాభిమానులగు హైందవులకెల్లరకును హస్తభూషణమని చెప్పనగును.

మా యీగ్రంథములపై గవర్నమెంటు వెటరినరీ, అగ్రికల్చరల్, రెవిన్యూ, ఎడ్యుకేషనల్ డిపార్టుమెంటులయందలి ప్రముఖులగు నుద్యోగులును తదితర డిపార్టుమెంటులవారును జమీందారులు భూస్వాములు మున్నగు వారు పెక్కురు పెక్కు సదభిప్రాయముల నొసంగియున్నారలు.

మా యీ గ్రంథముల నాంధ్రలోకమాదరించి ప్రతి పాఠశాలయందును, ప్రతిపుస్తక భాండాగారమందును, కోఆపరేటివు సొసైటీలయందును ఉంచి మాపశువైద్య గ్రంథమాల నభివృద్ధికి దెత్తురని విశ్వసించుచున్నారము.

ఈ గ్రంథమునకు దయతో బీఠిక వ్రాసి వన్నెదెచ్చిన పశుధనాభిమాన శిరోమణికిని ముద్దులొలుకునటు లీ గ్రంథమును త్వరలో ముద్రింపించి యిచ్చిన గ్రంథాలయప్రెస్సు మానేజరు శ్రీ కుందా లక్ష్మీనరసయ్యగారికిని, నా యీ గ్రంథ రచనమునకు సాయపడిన గ్రంథముల రచయితలకును నా హృదయపూర్వక వందనము లర్పించుచున్నాడను.

ఇట్లు,

గ్రంథకర్త.

శస్త్రవైద్యము

―♦ గాయములు (Wounds) ♦―

పశువులను మందలుమందలుగా నుంచునపుడు వానిలో నవి కలహించి కొమ్ములతో పొడుచుకొనునపుడును, పనిచేయునపుడును పశువులపాదములకుగాని, తదితరభాగములకుగాని దెబ్బలు తగులునపుడును, గోతులలోనికి వంతెనలమీదనుంచి కాలువలలోనికి ఆకస్మికముగా పడినపుడును, రోడ్లమీద నడచుటవలనను రైళ్లవలనను, మోటారులవలనను, తదితర ప్రమాదములవలనను గాయములు (Wounds) ఏర్పడుచుండును.

―♦ గాయములలోని రకములు ♦―

పోటుగాయములు:—కత్తి, ముండ్లు మొదలగు గఱుకుగానుండు పనిముట్లతో పశువులనుపొడుచుటవలన ఈ గాయము లేర్పడును.

శస్త్రగాయములు:—మిక్కిలిపదునుగల పేనాకత్తితో గాని, తదితర పదునుగల ఆయుధములతోగాని చెదరనీయక చీల్చుట (గీచుట, నరకుట)వలన ఈ గాయము లేర్పడును.

వ్రేటుగాయములు:—బుడుపులుగల కఱ్ఱతో కొట్టుట వలనను, పెద్దపులి మొదలగు ఘోరజంతువులు గోళ్లతో

రక్కుట (గుచ్చుట, కొరుకుట) వలనను ఈ గాయము లేర్పడును.

నలుగుడు గాయములు:—పశువులు లోతుగల గోతులలో ఆకస్మికముగాపడుట, దుముకుట, రైళ్ళక్రింద, మోటారు కారులక్రింద పడుటవలన చర్మము క్రిందిభాగములు నలుగు నట్లు దెబ్బలు తగులుటవలన ఈ గాయము లేర్పడును.

కుంటుగాయములు:—తుపాకి, పిస్తోలుమున్నగు ఆయుధములలో గుండువేసి పశువులను కొట్టుటచే ఈ గాయము లేర్పడును.

—♦ గాయములనుండి రక్తమును పోనీయరాదు ♦—

గాయముతగిలిన వెంటనే రక్తమును పోనీయకుండ ముఖ్యముగా వైద్యుడుగాని, పశువుయజమానిగాని చూచుచుండవలెను. ఈ గాయమునకు వెంటనే తగుచికిత్స ఆలస్యము లేకుండచేయవలెను. ఇటువంటి చికిత్సలు నేర్చుకొనుటకు రైతు ఆతురతపడు టత్యవసరము. రైతుగాని, వైద్యుడుగాని అట్టి చికిత్సచేయక ఆలస్యముచేసినచో రక్తమంతయు స్రవించి గాయముతగిలిన పశువునకు ప్రాణాపాయముగూడ కలుగును.

—♦ రక్తనాళములు (Arteries) ♦—

పశువుదేహమునందు శుద్ధరక్తనాళములు, మలినరక్తనాళములు, సూక్ష్మరక్తనాళములు మున్నగునవియుండును. వీటికి ప్రమాదమువచ్చినపుడు రక్తము స్రవించును. రక్తము యొక్కరంగును, అది స్రవించువిధమును చూచి, అది ఎక్కడ

నుండి కారు రక్తమో తెలిసికొనవచ్చును. రక్త మెక్కువగా పోవుచున్నయెడల బలహీనత, ధనుర్వాతము కలిగి మరణము సంభవించును. గాయములలో రక్తము పేరుకొని గడ్డకట్టును. నెత్తురుకారకుండ ఆపుటకు ప్రకృతిసిద్ధమైన ఉపాయములలో నిది యొకటి కనుక అట్లు పేరుకొనియుండు రక్తమును ఏకారణముచేతనైన కదుపరాదు.

—♦ శుద్ధ రక్తనాళములనుండి రక్తము కారుట ♦—
(Arterial Bleeding)

ఈ రక్తనాళములనుండి స్రవించురక్తము కాంతిగలిగి ఎరుపురంగుగానుండును. లోపల నాడులు కొట్టుకొనుటవలన రక్తము కొంచె మురవడిగా వచ్చుచుండును. ఇట్లు పశువు రక్తనాళములనుండి రక్తము కారుచున్నట్లు తెలిసికొనినతరువాత వెంటనే చికిత్సచేయుటకు ప్రారంభించవలెను. ఈ నాళములు (ధమనులు) పశువుదేహమునందంతట నుండును. కనుక వాటిస్థలములనుబట్టి చికిత్సలు ప్రత్యేకముగానుండును. ధమనుల కపాయముగలిగినపుడు మొదట రక్తము నాపుజేయుటకు బొటనవ్రేలితో (Digital Pressure) నొక్కవలెను. ధమనులను ఎక్కడ నొక్కిన రక్తమాగునో తెలిసికొనవలెను. ముఖ్యముగా ఈరక్తనాళములు పశువుదేహములో ఎట్లు వ్యాపించియున్నవో తెలిసికొనుట అత్యవసరము.

రక్తము ప్రవహించుభాగములను పరీక్షించుటకుముందు వైద్యుడు చేతులను శుభ్రముగా నుండునట్లు చూచుకోవలెను.

ఎముకలు విరిగినప్పుడు, పేళ్లు గాజుముక్కలు గాయములలో నున్నప్పుడు మాత్రము పెద్దశుద్ధరక్తనాళమును పట్కారులతో నొక్కవలెను. తల, నొసలు, కంఠము, జెబ్బ, పొదుగు, తొడ, నాలుక, చెవి మున్నగు భాగములకు దెబ్బలు తగిలి, ఆకస్మికముగా రక్తముస్రవించునప్పుడు చాలజాగ్రత్తగా చికిత్సలు చేయవలెను. పైనచెప్పిన భాగములకు గాయములు తగిలినయెడల పైకియెత్తియుంచుము. ఇట్లుచేసినయెడల, ఆ భాగమందలి రక్తము కొంతవరకు తగ్గును. రక్తము స్రవించు భాగమందు వేళ్లనుమోపిగాని, తడిలేకుండ పరిశుభ్రముగా నుండు పీచు,దూది, పొడిగుడ్డ మున్నగునవి గాయముపైనుంచి గాని నొక్కవలెను. ఇట్లు చేయుటవలన రక్తముఆగును. అంతకు తగ్గనిచో గాయము ప్రమాదముగా నున్నదని సందేహము తోచినయెడల మీాఫిర్కాఆయుర్వేదపశువైద్యాచార్యునిగాని మీా తాలూకా వెటరినరీ డాక్టరునుగాని పిలిపించి చికిత్స చేయించుము.

—♦ మలినరక్తనాళములగుండ రక్తముకారుట ♦—

(Venous Bleeding)

గాయములనుండి రక్తము మలినముగా స్రవించుచున్నయెడల సిరలకు గాయముతగిలినదని తెలిసికొనవలెను. వీటిగుండ చెడునెత్తురు తిన్నగా ప్రవహించుచుండును. ఈ రక్తనాళములు తెగినభాగములు వాపుదలజెందియుండును. వీటిని గట్టిగా బిగించి కట్టుకట్టవలెను.

— సూక్ష్మనాడులనుండి రక్తముకారుట —
(Capillary Bleeding)

ఇవి పశువు దేహమునందంతటను వలయల్లికలవలెనుండును. ఇవి రేగుదలనొందినప్పుడు రక్తము చిమ్ముచుండును. వీటిని చెతిబాటనవ్రేలితో నొక్కిన ఆగిపోవును.

— ముక్కునుండి రక్తముకారుట (Nasal Bleeding) —

పశువుముక్కురంధ్రములనుండి అనేక కారణములవలన రక్తము స్రవించవచ్చును. అట్టి సమయములందు జాగ్రత్తగా పశువును పరీక్షించి వేడిజేయుటవలన వచ్చుచున్నదో లేక దెబ్బతగిలి వచ్చుచున్నదో విచారించవలెను. తదుపరి చికిత్స చేయవలెను.

— గాయములనుగూర్చి ముఖ్యవిషయములు —

1 గాయములు తగిలినవెంటనే తగు చికిత్సచేయనిచో ఈగలవలన గాయము పెద్దదై చాలప్రమాదము కలిగించును.

2 గాయములందుండు ఇతరపదార్థములను ముఖ్యముగా తొలగించి శుభ్రముచేయవలెను.

3 ఈ శస్త్రవైద్యమను గ్రంథములో చెప్పిన లోషన్సు, ఆంగ్ల, ఆయుర్వేద, హోమియోపతి చికిత్సలు చేయుము.

4 శుద్ధజలముతో గాయములను కడిగి శుభ్రముచేయవలెను.

5 గాయములో బొగ్గుపొడుమునుగాని, ఆ పొడిలో తదితరచూర్ణములుగాని కలిపి వాడినవెంటనే గారపట్టును.

6 గాయములు తగిలినప్పుడు పశువునకు విశ్రాంతి నీయవలెను. పనిపాటులు చేయించరాదు.

7 గాయములు చిన్నవైన యెడల అనగా లోతులేనప్పుడు వాటి అంచులను దగ్గరగా పట్టుకొనజాలిన బంకవంటి పదార్థములను గుడ్డకు పట్టించి గాయముమీద వేయవలెను.

8 గాయము లోతుగా తెగియున్నప్పుడు ధనుర్వాతము రాకుండ కాపాడవలెను.

—♦ పోటు గాయములు ♦—

పశువును కత్తితోగాని, తదితరపనిముట్టుతోగాని, చర్మమునందుగాని, కండరములకుగాని, పొడుచుటచే ఆ భాగమంతయు ఆరంభములో రక్తమిళితమైయుండును. అట్టి సమయమునందు ఇదివరకు చెప్పినలోషన్లతో ప్రతిదినము కడుగుచు, గాయములకు వేయు ఔషధములు వేయుచు, కట్టు కట్టుచుండవలెను. లోతుగా తెగినయెడల అంచులు కుట్టవలసినయెడల మీతాలూకా వెటరినరీ ఆస్పత్రికి తీసికొనిపోవుట మంచిది. లేక మీఫిర్కా ఆయుర్వేదపశువులడాక్టరును పిలిపించి చికిత్స చేయించుడు. గాయమువేసిన కత్తి త్రుప్పు పడినదో లేక దాని ఆకారమెట్లున్నదో చూడవలెను. లేనిచో గాయమును మాన్పుట చాలకష్టము.

శస్త్రగాయములు

ఈగాయములు చాలప్రమాదము గలిగించును. ఎందు చేతనన, చర్మమును కండరములను చీల్చుకొని లోపలికి పోవుట వలన రక్తనాళములు తెగి పశువులకు ప్రాణాపాయము గలుగును. గాన ఈగాయములు తగిలిన వెంటనే దుమ్ములేకుండ చూడవలెను. లేనిచో ధనుర్వాతము సోకి చనిపోవును. కాబట్టి జాగ్రత్తగా చూడుము. లోతు గాయముగా నుండి విస్తరించి చర్మపు కండలు వ్రేలాడుచున్నపుడు అంచులను కుట్టి ప్రతి దినము చికిత్స చేయవలెను. మీతాలూకా పశువుల ఆస్పత్రికి తీసికొనివెళ్లుట మంచిది. పశువును తీసికొనివెళ్లుటకు వీలులేని యెడల ఈ గ్రంథములోని చికిత్సలు చేయుడు.

వ్రేటు గాయములు

చేతికఱ్ఱలతో కొట్టినపుడు చర్మము పగిలి రక్తము కారును. ఇట్టిసమయములందు అంతగా ప్రమాదముండదు. పెద్దపులి మున్నగు జంతువులు కరచినప్పుడు లోతుగాయము లైనయెడల చాల అపాయము కలుగును. గాన యిట్టి సమయములందు ఏభాగముపైన కాటువేసినది, ఎంతవరకు ఆ భాగముచెడినది వెంటనే కనుగొని చికిత్స చేయవలెను. అట్లు చేయనియెడల వాతముగ్రమ్మి చనిపోవును.

కుంటు గాయములు

ఇదివరకు చెప్పిన గాయములకంటె ఈకుంటు గాయములు చాల ప్రమాదములు కలిగించును. ఎందుచేతనన, విష

సంబంధమైన వస్తువులు శరీరములో ప్రవేశించుటవలన ఆభాగ మంతయు చెడిపోయి కుళ్లుడు పుట్టును. కాబట్టి జాగ్రత్తగా పరిశీలించి చికిత్సచేయుట మంచిది.

—♦ కట్టుకట్టుట (Bandages) ♦—

పశువులకు ఆపత్సమయమున సమీపమందు దొరకిన వస్తువుల నుపయోగములోనికి తెచ్చి కట్లుగట్టవలయును. అట్టి సమయములందు గాయములకు గుడ్డపీలికలు, నూలుబట్టపీలికలు, చేతిరుమాళ్లు, స్నానలుగుడ్డపీలికలు, నారగుడ్డపీలికలు మొదలగునవి పనికివచ్చును. కట్లుకట్టుటలో పలురకములు గలవు. ఆయుర్వేదపశువులడాక్టరు కత్తెర, పట్కారు, గుడ్డపీలికలు, తదితరపనిముట్లు మున్నగునవి దగ్గరనుంచుకొనవలెను. వీనిని వాడుటకు ముందు పనిముట్లను శుభ్రముగా చేయవలెను. ఇంకను పీచు, దూది, చేతులు తుడుచుకొనుటకు ఒక తుండుగుడ్డ ఉండు టవసరము.

ముఖ్యముగా చేతులను కడుగుకొనకుండ కట్లను విప్పరాదు. గాయములలో గాలి, దుమ్ము, పురుగులు మున్నగునవి దూరి బాధకలిగింపకుండ కట్లు గాయములను సంరక్షించును. గాయములలోనుండి రక్తము కారునప్పుడు దానిని నొక్కి అదిమిపట్టినగాని రక్తప్రవాహ మాగదు. అట్టి సమయములో గాయముచుట్టును కట్టుగుడ్డనుచుట్టి, గాయమునునొక్కి రక్తమునాపుచేయవచ్చును. కట్లు కండరముల (Muscles)కు శ్రమ నీయకుండనుండును. గాయముపైన కట్లుకట్టి అంతటను

వ్యాపించునట్లును, గాలి గాయములకు సోకకుండునట్లును సమానముగా కట్టవలయును. కట్లకు చలువగుడ్డగాని, కోరాగుడ్డను గాని యుపయోగించుట మంచిది. ఆ గుడ్డలను మందునీటిలో నానవేసి ఆరబెట్టి అంచులు చించవలయును. ఈ కట్టుగుడ్డల యొక్క పొడవు వెడల్పు గాయములకు తగినంతగా చింపి వాడుకొనవలయును. కట్టుమడతలు ముడతలు పడకుండ చక్కగాకట్టవలెను. అపాయపు అవయవములు కదలినయెడల బద్దలుచేర్చి కట్టవలెను. అందువలన అవయవములను కదల నీయవు. అపాయములు సంభవించినప్పుడు అన్నిభాగములకు కట్లు కట్టుటకు వీలుండదు. కాబట్టి ఉపాయముతో కట్టవలెను.

గాయముపైనున్న కట్లు అంటుకొని యున్నచో రావి చెక్క, తుమ్మచెక్క మున్నగు వగరు వేడినీటితోగాని, తడి తరలోషన్నుతోగాని తడిపి, నెమ్మదిగాతీసి దూరముగా పార వేయవలెను. లేనిచో పశువు ఆ రసిగుడ్డలను తినును. తరువాత చీము, నెత్తురు, రసియున్నయెడల హైడ్రోజన్ పరాక్సైడ్‌తో శుభ్రముచేసి తరువాత మందు వేయవలెను. దుర్మాంసము పెరిగినయెడల మైలతుత్తపుముక్కతో ఆదుర్మాంసమంతయు పోవువరకు తాకుచుండవలయును. ముఖ్యముగా గాయములకు గాలి నెంతమాత్రము సోకనీయరాదు. ఎంత చిన్నగాయమైనను నిర్లక్ష్యముచేసినచో ధనుర్వాతము (Tetanus) సోకి పశువును బాధపెట్టును.

—♦ కుట్లువేయుట (Sutures) ♦—

శస్త్రగాయములు, పోటుగాయములు, కుంటుగాయ

ములు తగిలి ప్రమాదములు కలిగినపుడు అంచులనుచేర్చి కుట్లు వేయవలసియుండును. ఇట్టి సమయములందు గాయమున కుపయోగించు లోపన్ను, పనిముట్లు దగ్గర నుంచుకొనవలెను. ఏభాగముయొక్క అవయవముమీద గాయముపడినదో, అది లోతుగా నున్నదో, ముక్కముక్కలుగా చీలినదో, రక్త నాళములకు ప్రమాదమేమైన కలిగినదో, ధనుర్వాతము వచ్చుటకు సూచనలేమైననున్నవో, ఏ యే గాయమునకు ఏ యే సూదితో కుట్టిన సరిపోవునో మున్నగు విషయములన్నియు పరిశీలించి తదుపరి కుట్టవలెను. గాయము చాల వెడల్పుగ, లోతుగ, పొడవుగనుండినయెడల దూదిగాని పీచుగాని లోపల దూర్చి అంచులను కుట్టవలెను. కుట్టు దారములకు నరములు, సిల్కుదారములు, గట్టి నూలుదారములు ఉపయోగించవలెను. లేనిచో తెగిపోవును. దారములు, శస్త్రపనిముట్లు కావలసిన ఇంగ్లీషుమందులషాపులలో దొరకును. కుట్టుకుట్టవలసినపుడు వెటరినరీడాక్టర్లకుగాని, ఆయుర్వేద పశువైద్యాచార్యులకుగాని చూపించుట మంచిది.

—♦ నలుగుడుగాయములు (Bruises) ♦—

ఈ గాయములు కలిగినపుడు చర్మము పైభాగమునకు భంగము కలుగును. కాని లోపలనుండు రక్తనాళములు చితికి బాగుగా నలిగినప్రదేశము నల్లబడును. రెండుమూడు దినములైనతరువాత చుట్టునుండు చర్మము పసుపురంగుగాగాని, ఎరుపురంగుగాగాని, నలుపురంగుగాగాని మారును. నలిగిన చోటనుండు రక్తము అటునిటూచెదరును. అందువలన వాచు

టయు, నల్లబడుటయు తటస్థించును. అవయవములు ఎక్కువగా నలిగినయెడల ఆయాభాగములను వేడినీటిలో గుడ్డముంచి పిడిచి కాచుటమంచిది. దెబ్బలుతగిలిన గాయములును, శస్త్రచికిత్సచేసిన గాయములును కొంతకాలమువరకు మానవు. ఈ గాయములు కొంచెముగనో, గొప్పగనో వాపుగలిగి యుండును. ఈ వాపులకు వేడినీటికాపులు తీయవలెను. లేదా అవిసెగింజలపిండియైన కట్టవలెను.

—♦ గాయములకు చికిత్స ♦—

సామాన్యముగా అన్ని గాయములకు గట్టిగా కట్టుకట్టిన యెడల రక్తము స్రవించుట ఆగును. గాయములవద్ద వెండ్రుకలు కత్తిరించినయెడల త్వరగామానును. గాయములకు వెంటనే చికిత్సచేయనియెడల ఈగలు మొదలగునవి వ్రాలును. అందువలన ఈపి పట్టును. ఈ యీపి వెంటనే పురుగులగును. గాయములందు పురుగులు పడినచో అచ్చటిమాంసము నవి తినుటచే గాయములు త్వరగామానును. కాబట్టి పురుగులు పడినయెడల పట్కారుతోగాని, శ్రావణముతోగాని తీసివేయవలెను. లేక చేతిచూపుడువ్రేలును గాయములోపలకు పోనిచ్చి పురుగులనన్నిటిని తీసివేయవలెను. తదుపరి పుండ్లకువాడు మందులను వాడవలెను.

—♦ ఆయుర్వేద (Native) వైద్యము ♦—

మంచినూనె—సవాసేరు

వేపనూనె—సవాసేరు

గాడిదగడపాకుపసరు—అర్ధశేరునవటాకు
సీమగుగ్గిలము—అర్ధశేరునవటాకు
ముర్దారుసింగు—8 తులములు
ఏకఉల్లిపాయలు—అర్ధసేరునవటాకు

తెచ్చి ఈమూడువస్తువులునూరి పైవానిలోకలిపి కాచి గాయములకు పట్టించవలెను. ముందు గాయమును తుమ్మ చెక్క రావిచెక్క లేక చింతాకు వేపాకువేసి కాచిననీటితో కడిగి తరువాత మందుల నుపయోగించవలెను.

లేక కుప్పింటచెట్టు సమూలచూర్ణములో తగినంత విభూతి కలిపివేసిన గాయములుమానును.

లేక నలిగిన గాయములకు నరమూత్రము వాడిన పని చేయును.

లేక మునగాకు, వస నూరి ఉడికించి వేసిన తగ్గును.

షరా—ఆయుర్వేద చికిత్స లనేకరకములుగలవు. పశు చికిత్సాసారమను గ్రంధములో చూచిన తెలియును.

—♦ వైరూప్య (Allopathic) వైద్యము ♦—

గాయముల కడుగు లోషన్సు

ఫినైల్—1 భాగము
నీరు—100 భాగములు

లేక

కార్బాలిక్ ఆసిడ్—2 డ్రాములు
వేడినీరు—సేరు

లేక

పొటాషియం పర్మాంగనేట్—10 గ్రియిన్సు
నీరు—2 సేర్లు

లేక

ఆలం—1 తులం

నీరు—2 సేర్లు

పైనచెప్పిన లోషన్సు తయారుచేసి సీసాలలోనుంచి బిరడాలుపెట్టి అవసరమున్నపుడు ఉపయోగించవలయును. రావి చెక్క, తుమ్మచెక్క నీటిలోవేసి కాచి ఉపయోగించుదురు. అవుసరమున్నపుడు మాత్రమే తయారుచేసికొనవలెను. నిలువ యున్నయెడల చెడును.

—♦ తైలములు - మలాములు - చూర్ణములు: ♦—

పుండ్లకు, గాయములకు అప్పుడప్పుడు టింక్చర్ అయోడిన్ రాసిన తగ్గును.

కార్బాలిక్ ఆసిడ్—1 ఔన్సు
వ్యాసులైను—8 ఔన్సులు
కలిపి అన్నిగాయములకు పట్టించవచ్చును.

లేక

బోరికుఆసిడ్—1 భాగము
జింకుఆక్సైడ్—½ భాగము

ఓలియంపేసెస్—$\frac{1}{8}$ భాగము
క్రియోసోట్—$\frac{1}{8}$ భాగము
కొబ్బరినూనె—8 భాగములు

కలిపి తయారుచేసిన అన్నిగాయములకు పుండ్లకు పని చేయును.

లేక

టర్పెంటైన్—1 భాగము
మంచినూనె—4 భాగములు

కలిపి వాడవచ్చును.

పుండ్లను, గాయములను శుభ్రముచేయుటకు హైడ్రోజన్ పరాక్సైడ్‌ను ఉపయోగించిన మురికిని తీసివేయును.

లేక

క్యాంఫర్
బోరాక్సు
జింకాక్సైడ్
పంచదార
} సమానభాగములు

కలిపి అప్పుడప్పుడు పుండ్లకు గాయములకు పట్టించవలెను.

లేక

బోరాక్సు
ఛార్కోల్
ఆలం
కాపర్‌సల్ఫేట్
} సమానభాగములు

కలిపి అప్పుడప్పుడు జల్లుచుండవలెను.

పరా:—ఆంగ్లేయ చికిత్స లెక్కువగా కావలెనని కోరిక యున్నచో "ఆంగ్లేయ పశువైద్య వస్తుగుణదీపిక" చూడుము.

—♦ సారూప్య (Homoeopathic) వైద్యము ♦—

లోతుగాయములకు ఆర్నికాలోషన్ వాడుటమంచిది. ప్రమాదకరమైనగాయములు పడినయెడల ఆర్నికాను లోపలికి ప్రతి 3, 4 గంటలకు ఒకసారి యిచ్చుచుండవలెను. జ్వర మున్నయెడల ఎకోనిటంను ప్రతి 3, 4 గంటలకు ఒకసారి ఈయవలెను.

మంచి విశ్రాంతి నీయవలెను. నలిగిన గాయములకు ముఖ్యముగా మంటను తగ్గించి వాపును కలుగకుండునట్లును రక్తము కారకుండునట్లును చేయవలెను. దెబ్బతగిలిన వెంటనే ఆర్నికాలోషనుతో కడుగవలెను. లేక దూదిగుడ్డను ఆర్నికా లోషనులోముంచి నాలుగైదు మడతలువేసి దానిపైన వేయ వలెను. మరియు ఆగుడ్డ తడిలేక పొడిగా నున్నపుడు పైన లోషను వేయుచుండవలెను.

—♦ వ్రణములు (Abscess) ♦—

ఇదివరకు చెప్పినగాయములకు తగిన చికిత్సలు చేయక పోవుటచే సూక్ష్మజీవులు ప్రవేశించును. పుండుపడును. ఈ పుం డ్లను జాగ్రత్తగా కాపాడవలయును. ఇంకను ఈగలు, దోమలు మొదలగునవి పుండ్లమీాద వ్రాలి గుడ్లుపెట్టును. గాలిసోకుట వలన ఆగుడ్లనుండి తెల్లని దారములవంటి పురుగులు బయలు

చేరును. గాయములలో పురుగులుపడిన పశువు పనిచేయుటకు పనికిరాదు. కాబట్టి ప్రతిరైతు తగినశ్రద్ధ తీసికొనవలయును. అచ్చట మాంసము క్రుళ్లి ఆభాగమంతయు వాచి అపాయము కలుగును. దుర్వాయువులు చేరుటచే, చెడు ఆహారములు మేపుటచే, అతివేడి యుండుటచే, ధాతుశక్తి తగినంత లేకపోవుటచే కురుపులు, గడ్డలు మొదలగునవి యేర్పడును. ఇంకను దేహమునం దెచ్చటనైనను కలుగవచ్చును. ఎఱుపు వర్ణము గలవి త్వరగా మానును. ఇవి పశుపుశరీరముమీద వ్యాపించినతోడనే తగినశ్రద్ధ తీసికొనకపోయినచో శరీర మంతయు వ్యాపించును. దేహసౌఖ్యము చెడిపోవును. ఆప్రదేశమందలి మాంసము కుళ్లిపోవ నారంభించును. మరికొన్ని కురుపులు క్రమముగా పెద్దవై అంచుయేర్పడి మిక్కిలి మెత్తగానుండి రసి కారుచుండును. ఈ రసి కొన్నిటికి దుర్వాసన గలిగియుండుటయు, మరికొన్నిటికి లేకుండుటయు గలదు. బలహీనములగు పశువుల కివి తరచుగా లేచి బాధపెట్టుచుండును. సామాన్యముగా కురుపులన్నియు ఒంటరిగాగాని, అనేకములుగాగాని లేచుటయుకలదు. ఇవి బటానీగింజంత పరిమాణము మొదలు కోడిగుడ్డు ఆకారమువరకును అంతకంటె నధికముగా కూడ నుండవచ్చును. కొన్ని చీము రక్తము చేరకయే అంతరించిపోవును.

—♦ పిండికట్లు (Poultices) ♦—

పశువులకు కలుగు అనేకరోగములకు పిండికట్లు కట్టుదురు. ఇవి కట్టుటవలన మెత్తబడు స్వభావ ముండును. పశువు

లకు కలుగువాపులు, నెత్తురుగడ్డలు, గూటిగడ్డలు మొదలగు వానికి పిండికట్లు కట్టినచో నొప్పితగ్గి త్వరలో కురుపులు తేలును. జొన్నపిండి, వరిపిండి, అవిసెగింజలపిండి, గోధుమ తవుడు మున్నగువానితో వేడినీళ్లుజేర్చి పిసికి ముద్దగాచేర్చి పలుచనిబట్టలోవేసి కట్టుట మంచిది. దుర్వాసనవేయు కురుపులకు గాయములకు మసిబొగ్గుపొడి, పిండి కలిపి కట్టుటమంచిది. పశువు సహించగలిగినంత వేడిగా నుండుపిండిని వాపులమీద గాని, తదితరభాగముల మీదగాని వేసి పైన ఆకుగాని, దళసరియగు కాగితముగాని పెట్టి కంబళిగుడ్డతో కదలకుండునట్లు గట్టిగా కట్టవలయును; ప్రతిమూడు నాలుగు గంటలకు తీసివేసి క్రొత్తకట్టుకట్టవలెను. క్రొత్తకట్టు సిద్ధమగువరకు పాతకట్టు విప్పరాదు. పశువుయొక్క బాధనుబట్టి కట్టుబిగింపవలయును. అవిసెగింజలునూరి ఉడికించి కట్టవలెను. వాపు హరించును. గడ్డను మెత్తపరచును.

—♦ వత్తు లెక్కించుట (Setons) ♦—

పశువులకుగలుగు వ్రణములు, గడ్డలు, కంతులు మొదలగునవి పగిలి నెమ్మదించకపోయినచో ఈ వత్తులను ఎక్కించుదురు. ఇటువంటి పనులు అనుభవముగలవారిచే చేయించుట మంచిది. బద్దపాటుగల సూదితో పశువుల గాయములలో దూర్చబడెడు నునుపైన గుడ్డపీలికలు దారములు మొదలగువానిని వత్తు లందురు. ఈ వత్తులెక్కించుట సులభమైనపని. సూదిరంధ్రమునకు దారముగాని, గుడ్డపీలిక దారమువలె చేసిగాని యుపయోగించుకొనవలయును. తరువాత చర్మ

మును కత్తితో చీల్చి ఆ గాయముద్వారా ఎంతదూరము వత్తి పోవలయునో అంతవరకు సూదినిఎక్కించి ఆకొనయందుగూడ చర్మమునుచీల్చి సూదినిలాగి దారమును అచ్చట నెమ్మదిగా నిలుపవలయును. ఆ దారపుకొనలకు జీలుగబెండు కట్టవలెను. లేదా ప్రత్యేకముగా ముడులు వేయవలయును. వత్తులు ఎక్కించుటకు ముందు కోతమందును వాడుట మంచిది. ఆకోత మందులు పొక్కుమందులు, ఎంత పనిచేయునో ఈవత్తు లెక్కించుటవలనకూడా అంత ప్రయోజన ముండును. ప్రతి దినము వత్తి నెమ్మదిగా క్రిందికిజారదీసి పుండును శుభ్రముగా పై చెప్పిన లోషన్లతో కడిగి మరల ఆవత్తి ఎక్కించుచుండ వలెను. అగత్యమైన యెడల క్రొత్తవత్తి నెక్కింపవచ్చును. ఇటువంటిపనులు వ్రణచికిత్సయందు అనుభవము గలవారిచే చేయింపవలయును.

—♦ ఆయుర్వేద (Native) వైద్యము ♦—

కవిరి పొడిలో తగినంత మాచికాయపొడి కలిపివేసిన తగ్గును.

లేక

చింతబెరడు మసిలో ఆముదపు పలుకులు సమానముగా వేసి నూరి వేసిన తగ్గును.

లేక

పటిక, కవిరి సమానభాగములు తీసికొని రెట్టింపు మసి బొగ్గు కలిపివేసిన పగిలి రసికారుచుండు గాయములకు పట్టించిన తగ్గును.

లేక

కర్పూరము, వెలిగారము, ఒకభాగమున్ను, విభూతి రెండుభాగములున్ను కలిపి గాయములకు, పుండ్లకు పట్టించిన తగ్గును.

లేక

గానుగచెక్కపొడి, తుమ్మచెక్కపొడి సమాన భాగములు కలిపివేసిన తగ్గును.

—♦ ఆంగ్లేయ (Allopathic) వైద్యము ♦—

జింకుఆక్సైడ్—2 భాగములు

బోరికుఆసిడ్—2 భాగములు

అయిడోఫారం—$\frac{1}{20}$ భాగము

యూకలిప్టస్ఆయిల్—$\frac{1}{100}$ భాగము

కొబ్బరినూనె - 8 లేక 10 భాగములు

కలిపి సమస్త గాయపుపుండ్లకు, వ్రణములు చితికినప్పుడుదీనిని వాడిన బాగుగా పనిచేయును.

లేక

కార్బాలిక్ ఆసిడ్—1 ఔన్సు

గ్లిసరీన్—6 ఔన్సులు

కలిపి ఆయాభాగములకు వాడినబాగుగా పనిచేయును.

లేక

క్రియోసోట్—1 డ్రాము

వ్యాసులైను—1 ఔన్సు

కలిపి రాసిన తగ్గును.

—♦ సారూప్య (Homoeopathic) వైద్యము ♦—

ఆర్సెనికంఆల్బం, ఆర్నికా, హైపెరికం మున్నగునవి వ్రణములకు, పుండ్లకు బాగుగా పనిచేయును.

దెబ్బ తగిలినవెంటనే ఆర్నికాను లోపలికి బయటకు వాడిన మంచిపనిచేయును. ఇట్లుచేసినయెడల వ్రణము యేర్పడకుండా చేయును.

వాపు వేడిగనున్నయెడల ప్రతిరెండుగంటలకు ఎకోనిటం వాడిన పనిచేయును. వ్రణము యేర్పడినయెడల దినమునకు 3, 4 పర్యాయములు హెపారుసల్ఫను యిచ్చిన పనిచేయును.

వ్రణము నెమ్మదిగా తయారగుచున్నను, త్వరగా తయారై చితికి రసికారుచున్నను సిలీకాను దినమునకు 4 పర్యాయములు వాడవచ్చును.

వ్రణభాగము రక్తపు గడ్డలతోకూడి గట్టిగానుండి నొప్పిగా నున్నయెడల దినమునకు మూడుపర్యాయములు ఆర్సెనికంను వాడవలెను.

తరువాత చీముపట్టి గడ్డకట్టినపుడు వేడికాపులు తీయవలెను. వ్రణము పక్వమునకువచ్చి పగిలినచో ఆర్సెనికం లోషను పనిచేయును. 4 గ్రెయినుల ఆర్సెనియస్ ఆసిడ్ను పైంటుడిస్టిల్డు వాటరులోకలిపిన లోషనుగా తయారగును.

—కంతులు (Tumours)—

పశువుశరీరమున నేభాగమందైనను వాపుకలుగును. ఈవాపుపొంగి మెత్తగాగాని, గట్టిగ రాయివలెగాని యుండును. దీనినే కంతియందురు. ఇవి పశువులకు దెబ్బతగులుట వలనగాని, చలిగాలి సోకుట వలనగాని, బలహీనము వలనగాని, పిల్లిపెసర మున్నగు వాత వస్తువులు మేపుటవలనగాని, చిరుకప్పలు ఎక్కువగానుండు చెరువులలోని గుంటలలోని నీరు ఎక్కువగా త్రాగుట వలనగాని పుట్టుచుండును.

కంతియొక్క అడుగుభాగపు చర్మము క్రిందమాంసము మందగించి క్రమముగా వాచియుండును. ఈకాయలు సొట్టలుపడి బురబుర లాడుచు నీరుండునట్లు కనబడిన యెడల మెత్తని కంతి యనియు, వ్రేలితో ఆకాయపై నొక్కిన యడల అణగక బిరుసుగా నున్నపుడు గట్టి కంతి యనియు తెలిసికొనవలెను.

ఈ కంతులు ముఖ్యముగా పశువుల మెడమీదను, ప్రక్కలను, అబ్బు మీదను, జెబ్బల మీదను, మూత్రకోశ భాగము లందును లేచును. జెబ్బలమీదను, గూళ్లమీదను లేచు కంతులు త్వరగా మానవు. పశువును చాల బాధించును. కంతి పుట్టగనే రైతులుదానిమీద కాల్చుదురు. ఇదిచాల పొరబాటు. ఎందు చేతనన అచ్చటి మాంస మంతయు వేడి వలన గడ్డకట్టి ఎన్ని మందులు వేసినను మానదు. ఇంకను అచ్చటి రక్తనాళములు కూడ చెడిపోవును. మెత్తని కంతులను శస్త్రము జేసిన యెడల త్వరగా నెమ్మది యగును. రైతులు ఆతురత పడి, కంతి

పుట్టినదనగానె కాల్చుట తగదు. ఆకంతి ఏ కారణమువలన పుట్టినదో, కాల్చుట వలన తగ్గునా? లేక ఏమైన పూతక్కు మందులు వేసిన తగ్గునా? లేక శస్త్రము చేసిన తగ్గునా? లేక యేమయిన పసరులు, పట్టీలు వేసిన తగ్గునా మున్నగునవి విచారించి చికిత్స చేయవలెను. కొన్ని పసువుల దొడ్లలో అన్ని పసువులకు ఒకే సారి శరీరముపైన కంతులు పుట్టుచుండును. ఇట్టి సమయములందు జాగ్రతగా పరీక్షించ వలెను. చెడు నీటిని త్రాగుట వలననా, లేక వరుసగా ఆదొడ్డిలో నున్న పశువులన్నియు పిల్లిపెసర మున్నగునవి మిక్కుటముగా తినుట వలన రక్తము చెడి వచ్చిన వాయని గుర్తెరుంగ వలయును. తరువాత చికిత్సలు చేసికొన వచ్చును.

—♦అ ల్లు క ణ తు లు (Yoke Tumours)♦—

కంతికి ఆరంభములో పశువు మెడమీద గీచుకొని నట్లు అగును. కాడిరాపిడి వలన దుమ్ము చర్మము లోనికిపోయి కంతి పుట్టించును. కనుక పశువుల మూపుమీద గాయమునకుండునట్లు కాడిని రెండు ప్రక్కల సమానముగ నుండు నట్లు కట్టవలెను. ఒకవైపున బరువుతక్కువగను, మరియొకవైపున బరువు ఎక్కువగను నుంచరాదు. కాడికి మన్ను మొదలగు పదార్థము లేమియు లేకుండ శుభ్రముగ నుంచవలెను. ఎద్దుమూపుమీదకూడ మలినముండరాదు. ఇట్లుంచని యెడల కణతులు పుట్టుచుండును. కంతిపుట్టిన పశువుచే నెట్టి పనిని చేయించక వానికి పూర్తిగ విశ్రాంతి నీయవలయును. గాయము పూర్తిగా మానువరకు పని చేయింపరాదు. లేదా కాడికట్టవలసిన అవుసరము లేని

పని యేదయిన అనగా కుప్పలు నూర్పులు మొదలగు పనులలో పెట్టవలెను. కాడి మెడమీద నున్నంత కాలము పుండ్లు పడుచుండును. ఈకంతులు ముదిరినయెడల చాల ప్రమాదము కలిగించును. తుదకు కంతి యంతయు మాదగా నగును. అప్పుడు శస్త్రము చేసినను లాభములేదు. కాబట్టి అట్టుకణతులను జాగ్రత్తగా చూచుచుండవలెను.

—♦ గంటి అట్టు ♦—

మెడమీద కాడినిల్పు ప్రదేశమున మంట నొప్పితో గూడినదద్దుర్లవలనను, అక్కడనుండు వెంట్రుకలు రాలిపోవుటవలనను, ఈజబ్బు ప్రారంభ మైనదని తెలిసికొన వలెను. అప్పుడు జంతువుతో పని చేయింప రాదు. పుండు పడిన పిమ్మట పశువుతో పనిచేయించినయెడల ఆపుండువాచి పెద్దదై యెక్కువ బాధ పెట్టును. క్రొత్తగా కలిపిన దూడలకు ఈకంతులెక్కువగా పుట్టుచుండును. కొన్నిటికి కంతిపుట్టకుండగనే అరుగ్రి భాగము వాచి చర్మము చిట్లి మంటపుట్టుచుండును. మరికొన్నిటికి చిన్నచిన్న కాయలవలె పుట్టి కాడితగిలినపుడెల్ల పశువు బాధ కోర్వ జాలక యుండును. సామాన్యముగా గంటిఅట్టు మానుట కష్టము. శస్త్రము చేయవలసి యుండును.

—♦ కణతులకు దారపుకట్లు (Ligatures) ♦—

చిన్నచిన్న కంతులు పుట్టినపుడు అనగా వెలగకాయంత, నారింజకాయంత పరిమాణముగా నున్నపుడు పట్టు, పురికొన, నూలు మున్నగువానితో చేయ బడిన దారములతో ఆకంతుల మొదటి భాగమునకు గట్టిగా చుట్టిన సునాయాసముగా తగ్గును.

ఇట్లుకట్టిన యడల కంతిలో నుండు రక్తపునాడులు బంధించును. అందువలన కంతిపరిమాణము తగ్గి క్రిమేపి నెమ్మదించును. ఇంకను రక్తనాడులను బంధించుటకును, విష పురుగులు కఱచిన భాగముల చుట్టు కట్టివేయుటకును, ఈ దారములు మిగుల లాభకరములు.

—♦ చికిత్స ♦—

కణతులు వెటరినరీ డాక్టరుగారితో గాని, ఆయుర్వేద పశువైద్యాచార్యునితోగాని శస్త్రచికిత్స చేయించుట మంచిది. ముఖ్యముగా గట్టిగానుండి చాలాకాలమువరకున్న కణతులను తప్పక కోసివేయవలెను. అయినను అట్లుచేయుటకు వీలుకాని యడల పొక్కు (కోత) మందులుగాని, పలుగురాళ్లు అంటించిగాని, కారపు (మంట) మందులు రుద్దించుటచేతగాని నెమ్మది కావచ్చును. మరికొందరు కంతిచుట్టు గట్టి దారము చుట్టి ముడివేసి వదలిపెట్టుదురు. కొన్నాళ్లకు ఆ కంతి తెగిపోవుట గలదు. ఈకంతులను శస్త్రము చేయవలసి నపుడు దాని సమీపమున నున్న రక్తనాళముల దగ్గర శస్త్రచికిత్స చేయుట కంటె మరియొక విధముగా చికిత్సచేయుట మంచిది. కొందరు పశువైద్యులు కణతులను చీల్చి ఎఱ్ఱకడ్డీని కాల్చి లోపలికి పొడిచెదరు. ఇది చాల అపాయము. వెంటనే పశువు చనిపోవును.

గుంటకరాకు
గోలిమిడాకు } సమ భాగములు
గాడిద గడపాకు

ఆముదములో వేయించి 3, 4 కట్లు కట్టవలెను.

లేక

కొట్టుపసుపు	2 తు	కస్తూరి పసుపు	2 తు
సబ్బు	1 తు	గంధకము	1 తు
మణిశిల	1 తు	మిరప కాయలు	1 తు
ఆవునెయ్యి	పావు శేరు	ఆముదము	పావు శేరు
ఆవనూనె	పావు శేరు		

ఈ వస్తువులన్నియు కలిపి మెత్తగా నూరి నలగద్రొక్కి ఒక పాతకుండలో బెట్టి వారము దినములవరకు ఎండలో నుంచి తీసి పశువుల కణుతులకు మూడు దినములు రాచి నాల్గవనాడు వేడి నీటితో కడుగ వలెను. ఇట్లు చేసినచో కణుతులు కరగి పోవును.

లేక

కటక రోహిణి	4 తు	కోష్టు	4 తు
వెలి గారము	4 తు	ఆవాలు	16 తు

కొంచము వెచ్చచేసి మెత్తగా పొడిచేసి జొన్న పిండితో కలిపి నాలుగు దినములు కట్టినయెడల యీాజాడ్యము కుదురును.

లేక

గంగ సిందూరము	1 తు	రససిందూరము	1 తు
ఇంగిలీకము	1 తు	రసకర్పూరము	1 తు
చిత్రమూలం	1 తు	మైనము	1 తు

తెచ్చి పైన నస్తువులు మైనము కలిపి వుడికించి పాకము నకు రానిచ్చి దింపవలెను. పాలాస్త్రిని కంతికి సరిపడు బిళ్లచేసి

వెచ్చబెట్టి తరువాత కంతిమీద వేయవలయును. దానిపైన ఒక యిత్తడిబిళ్ళగాని తగరపుబిళ్ళగాని వేసి పదిదినముల వరకు వరుసగా కట్టిన యెడల కంతి చక్కగా కరుగును.

పశువుల మెడమీద కంతిని శుభ్రముగా యిదివరకు చెప్పిన లోషనుతో కడగి దినమునకు రెండుపర్యాయములు ఒక గంట సేపు చన్నీళ్ళు ధారగా పోయవలెను. ఆభాగము ఆరిన తర్వాత హారతి కర్పూరము కలిపి మంచినూనెనుగాని, కొబ్బరి నూనెనుగాని, నొప్పిపోయి తిరిగి వెంట్రుకలు వచ్చువరకు బాగుగా పుండునకు రాయవలెను. పుండుపడిన తర్వాత మరల ఆపశువుతో పని చేయించినయెడల ఆపుండు వాచి పెద్దదై యెక్కువ బాధపెట్టును. అప్పుడు మూడుపాళ్ల ఆవపిండియు, ఒకపాలు మిరపకాయల పొడి వేడినీటితో కలిపి వేయుట మంచిది. ఇట్లుచేసిన కంతిలో చీమున్నయెడల పగిలి రసినోడ్చి వేయును. లేదావాపు హరించును.

—• వైరూప్య (Allopathic) వైద్యము •—

గట్టికంతులకు హైడ్రాజరీ అయొడైడ్ రుబ్రంఆయంటు మెంటు వేసిన తగ్గును.

లేక మెర్కురీ 16 ఔన్సులు లార్డు 16 ఔన్సులు కలిపి కంతులకు పట్టించిన తగ్గును.

లేక మెత్తనికంతులకు శస్త్రముచేసి లోషన్సుతో కడుగుచు కార్బాలిక్ ఆయిల్ గాని, తదితరమందులుగాని వేయుచు వచ్చిన తగ్గును. వాతముచేతగాని, చెడునీటివలనగాని పుట్టిన

కంతులుగల పశువులకు కాలికం సల్ఫైడ్‌ను అరడ్రాముగాని, ఒకడ్రాముగాని గంజిలో కలిపి ఈయవలెను.

లేక కంతులకు టింక్చర్ కెంతారిడిస్ అను అరఖును వాడవచ్చును.

లేక అయోడిన్ 32 గ్రెయినులు
పొటాషియం అయోడైడ్ - 32 గ్రెయినులు
లార్డు - 2 ఔన్సులు
కలిపి మర్దన చేసిన కంతులు కరగిపోవును.

షరా:—అరుప్రుండ్లను శస్త్రముచేయవలసి నప్పుడు మీాకంటె తెలివిగల వైద్యులతో ఆంగ్లేయచికిత్సలు చేయించుట మంచిది.

—♦ ఎముకలు విరుగుట (Fractures) ♦—

పశువుయొక్క ఎముకలు దృఢముగా నున్నప్పటికి పెళుసుగా నుండుటవలన అవి బలమైన దెబ్బలు తగులుట చేతను, క్రిందపడుటచేతను, దుముకుటచేతను, సాధారణముగా పింగాణివలె విరుగుచుండును. బయట బలమైన దెబ్బలు తగులుటవలనగాని, కండరముల మూలమునగాని ఎముకలు విరుగుచుండును.

ప్రత్యేకముగా ఎముకమాత్రమే విరుగుట తటస్థించిన యెడల విరిగినభాగము రెండుముక్కలుగానగును. తదితర అవయవములకు హానియుండదు. ఇట్టి సమయములందు గాయమేమైన యున్నదేమో చూడవలెను.

ఎముక విరుగుటతోగూడ ప్రత్యేకముగా గాయములు కలసియున్నయెడల చర్మమునకును, చర్మముక్రింద ఎముక మీదనుండు అవయవములకును గాయముతగిలి బయటనుండి ఎముక విరిగినస్థలమునకు రంధ్రముపడియుండును. విరిగినమొన యొకటి చర్మమును పొడుచుకొని బయటకు వచ్చియుండుట వలన రంధ్రముపడును. ఎముకవిరుగుటయేగాక గాయము కూడ పడినయెడల ఎక్కువఅపాయము కలుగును. ఈరంధ్రము గుండ గాలి, విషక్రిములు, దుమ్ము చేరి ధనుర్వాతములోనికి గాని, విషజ్వరములోనికిగాని రావచ్చును.

ఎముక విరుగుటతోకూడ పశువు దేహమందలి కొన్ని అవయవములకు హానికలుగును. తలపుర్రె ఎముకలు విరుగు నప్పుడు కొన్ని సమయములందు మెదడునకు కొమ్ములకు హాని కలుగును. ప్రక్కటెముకలు విరుగునపుడు కొన్ని సమయము లలో ఊపిరితిత్తులకు హానికలుగవచ్చును.

కొన్నిటికి ఎముక చిన్నచిన్నతునకలుగా నలిగిపోవుట గాని, విరిగిపోవుటగాని తటస్థించుచుండును.

లేతవయస్సుగల దూడలఎముకలు విరుగక చిట్లిగాని వంగిగాని యుండును.

—♦ ఎముక విరిగినట్లు కనిపెట్టుట ♦—

ఎముకవిరిగినభాగము బాధ, పోటుకలిగి వాచును. ఇంతి యేగాక హానిపొందిన అవయవములు వంకరగ నుండును.

దెబ్బతగిలిన భాగమును నుపయోగించుటకు శక్తిలేక యుండును. ఒకప్పుడు వాచియుండును.

విరిగినభాగమును కదల్చుటకుగాని, ఏపనికైన ఉపయోగించుటకుగాని స్వేచ్ఛగా వదలివేయుటకుగాని వీలుండదు.

ఎముకవిరిగిన భాగమునకున్ను, దేహము ఆవలివైపున నుండు అదే విధమైన భాగమునకున్ను ఆకారమందు వ్యత్యాసముండును.

ఏఅవయవము విరుగునో దానిఆకారము కోమలత్వము, అందము మొదలగునవి చెడిపోయి వికృతరూపము కలుగును. అడికుడిభాగమైన యెడల నెడమభాగముతోను, ఎడమభాగమైనయెడలకుడిభాగముతోను సరిపోల్చిచూచి పొట్టి, పొడుగు, లావు, సన్నము మొదలగు భేదములు కనిపెట్ట వచ్చును.

సామాన్యముగా చేతితో తట్టి ఎముకలు కనిపెట్టవచ్చును. అప్పుడు పశువు చాల బాధపడుచు ముట్టుకొననీయదు.

విరిగిన యెముకయొక్క గరుకైన మొనలురెండు ఒకటితో నొకటిరాచుకొనుట చేత కరకరమను శబ్దము కలుగును. అయితే ప్రథమచికిత్సచేయువారు ఇట్టిశబ్ద మున్నదో లేదో తెలిసికొనుటకై ఎముకలు రాపిడికలిగింప ఎన్నడును ప్రయత్నించరాదు.

ఎముక విరిగినది లేనిది వాస్తవముగా తెలిసికొనవలసి యుండునెడల, విరిగినయెముకయొక్క వాడిమొనలు వాటి చుట్టునుండు కండరములందును, చర్మమందును గుచ్చుకొన

కుండునట్లు మిగుల జాగ్రత్తతోను, మెలకువతోను పరీక్షించ వలెను. అట్లు గుర్తిచ్చుకొనినయెడల ఎముకవిరిగియుండుటతో గూడ ప్రత్యేకగాయములు లేదా దేహమందలి కొన్ని అవయవములకు హానికలుగును.

—♦ విరిగిన ఎముకలగాయములకు చికిత్స ♦—

విరిగినయెముక ఏ ప్రకారము అతుకుకొనునో దానిని ఆరంభములో తెలిసికొనవలెను. విరిగిన కొనలయందు ఎముకతో సంబంధించిన ఒకక్రొత్తపదార్ధము ఏర్పడి ఆకొనలు ఒకటితో నొకటి అతుకుకొనును. ఈ క్రొత్త పదార్ధము మొదట మృదువుగానుండి ఒకనెల లేక రెండునెలలలోపుగా క్రమక్రమముగా గట్టిపడి ఎముకగా మారిపోవును. ఈ కాలమందు విరిగిన యెముకయొక్క మొనలను అవియుండ వలసినచోట ఉంచి ఏ మాత్రము కదలకుండ కట్టుకట్టినయెడల ఎముక అతుకుకొని పోవును. కాబట్టి ఎముక విరిగిన గాయములకు చికిత్స చేయునపుడు గాయము తగిలిన భాగమునకు కొంచెము లాగి విరిగిన కొనలను అవియుండవలసిన విధమున ఒకటిగా జేర్చి అవి అతుకు కొనునవరకు, అవి యేమాత్రము విడిపోకుండ చూడవలయును. అవయవములు విరిగినపశువులను మంచములలో వేసి కట్టి వ్రేలాడదీయరాదు.

—♦ పుర్రెఎముక విరుగుట Special Fracture ♦—

తలపుర్రె ఎముకలు విరిగినప్పుడు ఒకచోట విరిగినది ఎక్కువచోట్ల విరిగినది ఎముకమాత్రమే విరిగినది, లేక రక్త

నాళములకు భంగముకలిగినది మొదలగు సంగతులను, చేతితో తాకి కనుగొనవచ్చును. ఈ ఎముకవిరిగినపశువుతో పని చేయించరాదు. మీ తాలూకా వెటరినరీడాక్టరుగారిని పిలిపించి తగిన చికిత్సచేయవలెను. డాక్టరుగారు వచ్చులోపల గాయమునుండివచ్చు రక్తమును ఆపుచేయుటకు ప్రయత్నించవలయును. చల్లనినీటిని గాయముమీద పోయవలెను.

—♦ క్రిందిదౌడ విరుగుట (Fractured Lower Jaw) ♦—

క్రిందిదౌడ విరిగినప్పుడు పశువు నోరు తెరువలేదు. అరవలేదు. రక్తముగాని చొంగగాని రెండును కలిపిగాని నోటినుండి బయలు వెడలుచుండును. పశువుచాల బాధపడును. దీనముగా మనుష్యులవంక చూచుచుండును. పై పుర్రెఎముక విరిగినమాదిరిగనే దీనికికూడా చికిత్స చేయవచ్చును. వెటరినరీ డాక్టరుగారిని రప్పించి దౌడను యథాస్థానమునకు తెచ్చుటకు ప్రయత్నించవలెను. అటుతరువాత కట్టుకట్టి ముడివేయవలెను. పశువు గడ్డముయొక్క అడుగునుండికొమ్ములపైగా ముడివేయవలెను. కట్టుగుడ్డ పొడవుగానున్నయెడల మరలతలకు కట్టి ముడివేయవలెను.

—♦ ప్రక్కఎముకలు విరుగుట (Broken ribs) ♦—

పశువు రొమ్మునకును వెన్నెముకకును మధ్యను సాధారణముగా ప్రక్కఎముకలు విరుగును. పశువులను ఈఎముకల మీద దెబ్బలుకొట్టెదరు. అందుచే నివి ఎక్కువగా విరుగుచుండును. అట్టివేళలయందు పశువు వూపిరిని పీల్చునపుడువ్యాధయభాగము బాధగానుండును అట్టిసమయమున బాధగా

నున్నచో తగుచికిత్స చేయవలెను. ఇంకను ఈఎముకలు విరుగుటవలన కార్యమునకు వూపిరితిత్తులకు బాధకలుగును.

ఎముకలను స్వస్థానములోనికి చేర్చికట్టవలెను. ఇక్కడ కట్టు ఆగుట చాలాకష్టము. కనుక పశువు ఎముకలచుట్టును కట్టవలెను.

—♦ కాలువిరుగుట (Broken leg) ♦—

పశువు మోకాలు క్రిందిభాగములో నేదైన విరిగిన యెడల మొదటవాపు చెందును. ఎక్కువగా విరిగినయెడల ఎముకలు చర్మమును చీల్చుకొని వెలుపలికివచ్చును. ఇటువంటి సమయములో ఎముకలను స్వస్థానములోచేర్చి కట్టుకట్టవలెను. పశువులుతొడఎముకలు విరిగినయెడల కట్టు కట్టుట చాల కష్టము. అచ్చట కట్టు నిలువదుగాన యిదివరకు చెప్పిన బద్దలు వేసి కట్టుకట్టవలెను.

—♦ ఆయుర్వేద చికిత్సలు (Native) ♦—

పశువు శరీరములో ఏభాగమువిరిగినను యీ దిగువ చికిత్సలు చేయవచ్చును. విరిగిన వెంటనే చింతగింజలబెందడు రుబ్బి జిగురు వచ్చునట్లు వుడకబెట్టి ఒకముతకగుడ్డను పట్టీగా చింపి జిగురు బాగుగారాచి ముందువిరిగిన భాగమును స్వస్థానములో చేర్చి పైన ఆ పట్టీగుడ్డనువేసి, దానిమీద మరియొక పొడిగుడ్డను వేసి నున్నగా చెక్కిన బద్దలనుగాని యిదివరకు చెప్పిన అట్టముక్కలనుగాని పైనవేసి కట్టినచో త్వరగా ఎముకలుకట్టుపడును. బాధవాపు తగ్గును. కట్టు కట్టునప్పుడు బాధనొందు భాగమునకు ఆధారముగను దానిని కదలకుండునట్లు

చేయుటకును, ఈ కట్టు లుపయోగపడును. ఈ కట్టు 15-25 దినములవరకు నుంచవలయును. తరువాత కట్టుపైనున్న బద్దలు తీసివేసినయెడల నొప్పి క్రమముగా తగ్గును.

విరిగినయెముకలను స్వస్థానమునచేర్చి నాలుగైదంగుళముల వెడల్పుగల ముతకగుడ్డకు కుమ్మరిమట్టిని పూసి విరిగినంత వరకు చుట్టవలయును. కట్టు 30 దినములవరకుగాని, అంతకుపైగాగాని, ఈ విధమునవే యుంచవలయును. పశువునకు మేత ఎక్కువగా మేపరాదు. మఱ్ఱియూడలకొనలు పిడికెడునూరి అర్ధశేరు ఆవుపాలతో కలిపి దినమునకు రెండు సారులవంతున వారము దినములు త్రాగించవలయును. ఇట్లు చేసినచో ఎముకలు త్వరగా కట్టుకొనును.

కొందరు వైద్యులు పేడ, వెన్న పూస గుడ్డకురాచి కట్టు కట్టెదరు. కాని దీనివలన నెంతమాత్రము ప్రయోజనము లేదు. పుత్తరేణి ఆకునూరి కట్టుకట్టి పక్షము దినము లుంచవలెను.

—♦ విరిగిన ఎముకభాగములకు సాధారణచికిత్సలు ♦—

ఎముకలు విరిగినప్పుడు గాయమునుండి రక్తముకారు చున్నది లేనిది పరీక్షించవలయును. ఆగాయము శుభ్రముగా నున్నది, మురికిగానున్నది పరీక్షించవలెను. రక్తముకారు చుండినయెడల గాయములో వాయువునందుండు సూక్ష్మజీవులు ప్రవేశింపకుండుటకు గాయములను దూదితోగాని లింటుతోగాని, పీచుతోగాని, కట్టుకట్టవలెను. రక్తమునాపుట కవుసరమైన యెడల కట్టును బిగించుటకు టూర్ణిక్వె నుపయోగించ

వలెను. టూర్ని క్వె అనగా జానెడుపొడవు గలచేతికఱ్ఱముక్కనుఒక దానిని దెచ్చి కట్టునకును చర్మమునకును మధ్య దానికొనలలో నొకదానిని దూర్చి గిరగిర మెలికలు త్రిప్పవలెను. అట్లు త్రిప్పి నందువలన కట్టుబిగిసి ధమనులకు తగిలిన గాయములగుండ పారునట్టి రక్తము ఆగిపోవును. ఎముకలు మనచర్మముక్రింద నుండి కంటికగపడవు. అవి విరిగినట్టు కంటితో చూడలేము. కానికొన్ని గుర్తులవలన ఎముకలు విరిగినటుల తెలిసికొన వచ్చును. గాయము మురికిగా నున్నయెడల పొటాషియం పర్మాంగనేట్ లోషన్‌తోగాని, కార్బాలిక్ లోషన్‌తోగాని కడిగి శుభ్రముచేయుట మంచిది. ఇట్లు చేయుటచే సూక్ష్మ జీవులు చేరజాలవు.

కట్టుబద్దలు (Splints)

కట్టుకట్టునపుడు బాధనొందిన భాగమునకు ఆధారము కలిగించుటకును, దానిని కదలకుండునట్లు చేయుటకును కట్టు బద్దలు ఉపయోగించుచున్నవి. కఱ్ఱబద్దలు లేక సన్నని వెదురు చువ్వలు మొదలగువానిని కట్టుబద్దలందురు. ఒకప్పుడివి దొరు కనిచో కాగితపుఅట్టలు వెదురుబద్దలు తదితరచెట్లయొక్క బద్దలు ఉపయోగించవచ్చును. వీటిని కట్టుతో చేర్చినపుడు ఒత్తుడు విస్తారముగా నుండరాదు. అపాయము తగిలినభాగము యొక్కకీలు దాటియుండునట్లు వీటినిచేర్చి కట్టుకట్టవలెను. లేనియెడల జాయింటుకీలుతప్పి గాయమునకు కదలికలు గలి గించి బాధను కలుగజేయును.

పశువును కదలనీయరాదు. అట్లు కదలుటవలన ఎము కలు కదలి ప్రమాదము సంభవించును. కట్టుబద్దలు రెండం గుళముల వెడల్పుగల ముక్కలుగాచేసి జంతువు అవయవము నకు తగినవిగా నుండవలెను. ఎముక పగిలినచోట ఆరంగుళ ములనుంచి అరంగుళము క్రిందికివచ్చునట్టి పొడుగుగల బద్దలు నునుపుగా చెక్కి చీల్చవలయును. బద్దలువేసి కట్టుటకు పూర్వము విరిగినభాగమునకు గుడ్డలుచుట్టవలెను. లేనిచో చర్మమునకు చెరుపు గలుగును. లేదా బద్దలు చర్మమును చీల్చును. ఒకసారి బద్దలువేసి కట్టిన తరువాత అయిదు ఆరువారములకు కట్టు విప్పరాదు. ఎముక విరిగి పొడుచుకొని వచ్చినపుడు కట్టును ప్రతివారమును తీసి మరల క్రొత్తకట్టు కట్టుచుండవలెను లేనిచో అచ్చట కుళ్ళి పశువునకు అపా యము సంభవించును. విరిగిన ఎముకలు కలిసికొనక అచ్చట చీముపట్టినయెడల కత్తితో చీల్చి యెముకముక్కలను చీమును తీసివేసి దానిని గాయముగానెంచి అందుకు తగినచికిత్సచేయ వలెను. పెద్దజంతువుకాళ్లు విరిగినచో చికిత్సవలననెంతమాత్రము ప్రయోజనముండదు.

—♦ సారూప్య (Homoeopathic) వైద్యము ♦—

విరిగిన భాగమునకు ఆర్నికాలోషన్‌తో దినమునకు రెండుమూడుసారులు వాడవలెను. లోపలికికూడ ఆర్నికాను మూడుగంటల కొకసారి యిచ్చుచుండవలెను. ఈరీతిగా చేసిన దెబ్బ గారపట్టిన తరువాత కేలండ్యూలాలోషనును వాడవచ్చును.

ఎక్కువ ప్రమాదకరమైన విరుగుళ్లు తటస్థించినయెడల డాక్టరునకు చూపించవలెను.

—♦ వైరూప్య (Allopathic) వైద్యము♦—

ప్యారిస్ ప్లాస్టర్ అను తెల్లపొడిని నీటితోకలిపి గుడ్డకు గాని, దూదికిగాని పట్టించి కట్టుకట్టవలెను. ముందు గాయ మెంతవర కున్నదో, విరిగినఎముకలను పాటునకు త్రోసికట్టు కట్టవలెను.

—♦ ఎముకలు తొలగుట (Dislocations) ♦—

దీనినే యిండితొలగుట యందురు. కీలువద్ద ఎముకలు అమర్పబడియుండి గూటినుండి అది బయటత్రోయబడుటయే ఎముకతొలగుటయందురు. ఎముకతొలగిపోయిన భాగము వాచి నొప్పికలుగచేయును. తొలగిపోయినభాగము అందవికారముగ నుండును. కీలువద్ద యెముకతొలగిపోవునేగాని రెండు కీళ్లనడుమనుండుఎముకతొలగిపోయినచో పశువు నడవజాలక డెక్కచివరనే నేలమీాద జారలాగుచు తిరుగుచుండును. ఎముక విరుగుటయు, విరిగినమొనలు గరుకుగానుండి ఒరసికొనుటయు నుండదు. కరకరమను శబ్దముండదు. కీళ్లయందుతప్ప తదితర చోటుల చలనముండదు. ఎముకతొలగిపోయిన కీలు కదలక స్థిరముగా నుండును.

—♦ చికిత్స ♦—

స్థానభ్రంశమునొందిన యెముకను స్వస్థానమునకు త్రోయవలెను. తరువాత దానిపైన మంటమందువేసి పశు

వును ఒకచోటకదలనీయకయుంచవలయును. తొలగిన ఎముకను లాగి వడగట్టిన పెరుగునుద్ద మినుపనున్ని ఆముదపుపప్పు గుంటకరాకు సమభాగములుగా కలిపి తొలగినభాగమునకు పూయవలెను. పశువును అంతగా మేపరాదు. ఎక్కువగా మేపినచో పశువుజీర్ణకోశములు చెడిపోవును.

అవుసరమున్నపుడు రక్షకూడ వేయవలెను. నొప్పితగ్గుటకు తంటెపాకు నూరి కట్టవలెను.

ఎముకలు గూళ్లనుండి జారుట

ఎముకలు గూళ్లనుండి తొలగినప్పుడు గూళ్లయందు బాధయుండి వాపుగనిపించును. ఆభాగము కదల్చుటకు వీలుండదు. ఆభాగముమీద బరువుఆనుటకు వీలుండదు. ఆ భాగముతో నేవిధమైన పనులను పశువుచేయజాలదు. అట్టి భాగమును మనము చేతితో నెంతమెల్లగా తాకినను నొప్పికలుగును. ఆభాగముయొక్క ఆకారము చెడియుండును. అనగా వంకరతిరుగుటయో, పొట్టిపారుటయో తటస్థించును. ఒకప్పుడు కీళ్లుబిఱ్ఱబిగిసి కదలుటకు వీలుండదు. ఎముకలు గూళ్లనుండి తొలగునని గ్రహించవలెను. సాధారణముగా పశువుమోకాలు చీలమండతోడ ఏమునమలుగు జబ్బమొదలగు భాగముల యందలి ఎముకలు గూటినుండి తొలగుచుండును. వీటిలో భుజాస్థియొక్కతల పెద్దదిగాను అది ప్రవేశించు గూడు చిన్నదిగా నుండుటనుబట్టి తరచుగా గూటినుండి తొలగుచుండును. ఇట్టిబాధలు పైవాటికి తరచుగా కలుగుచుండును. ఎముకలు

గూటినుండి తొలగినవో లేక అసలే విరిగినవో తెలిసికొనుట కష్టము. కాబట్టి మీతాలూకా వెటరినరీడాక్టరుగారికిగాని మిక్కిలి అనుభవముగల మీ గ్రామ పశువైద్యునకుగాని చూపించవలయును.

—♦ జబ్బ కుడక జారుట ♦—

పల్లెలయందుండు పశువులకీ ప్రమాదము సామాన్యముగా తటస్థించును. ఎత్తుస్థలమునుండి పల్లమునకు దూకుట వలనగాని తప్పటడుగు వేయుటవలనగాని కాలు జారుటవలన గాని యివితటస్థించును. కుడక జారినకాలుపైన భారమేమియు మోపజాలదు; కనుక మూడుకాళ్లతో నడచును. జారినట్టి కీలును పట్టిచూచినయెడల ఎముకయొక్క చివరభాగము మామూలు స్థలము నుంచి వెలుపలికివచ్చి చేతికి గట్టిగాతగులును. ఈ స్థితి వెంటనే తెలుసుకొని కీలుసరిచేసినచో నట్టియవయవము బాగుపడుట కెక్కువ యవకాశము కలదు. దగ్గర లోతైన చెరువుగాని కాలువగాని యున్నయెడల దానిలో జంతువును ఈత కొట్టించవలెను. అందువలన కీలుసద్దుకొనవచ్చును. లేని యెడల మంచిప్రక్కను పడద్రోసి జబ్బకాలునకు చిన ముణుకునకు మీదుగా త్రాడుగట్టి యొకరు దానిని ముందుకు నెమ్మదిగా బలముతోను లాగుచుండగా పైకివచ్చిన యెముక కొనను సాధకుడు తనయరచేతితో మామూలుస్థలములోనికి త్రోయుటకు ప్రయత్నించవలెను. ఇట్లు త్రోసిన టక్కుమని యెముక లోనికి పోవును. పిమ్మటకుంటుచిహ్నములుపోయేవరకు

జంతువును నెమ్మదిగ నుంచవలెను. ఈ మాదిరిగనే పశువుల కాలువిరిగినప్పుడుకూడ స్వస్థానమునకు చేర్చికట్టుకట్టవచ్చును.

కాలు కెల్లపోవుట (Sprain)

స్వభావము (Causes)

బండి యెద్దులను సవారి బండ్లనుకట్టి వివాహములకు తదితర గ్రామాదులకు వెళ్లునప్పుడు స్వారి చేయించునపుడును రాతిరోడ్లమీద ఎక్కువగా స్వారి చేయించునప్పుడును, కాలి గుత్తి మెలకపడి నప్పుడును ఈ ప్రమాదము సంభవించును. పశువు పరుగెత్తునప్పుడు నాలుగుపాదములను ఒకేసారి భూమిని విడుచును. ప్రతి అడుగునందును కాలు డెక్కలు మాత్రమే భూమిని తాకుచున్నవి. మరియు ప్రతి అడుగునకు పిమ్మట మోకాళ్లు తిన్నగా నుండవు. పరుగెత్తుటలో వెనుకపాదములు భూమిని విడుచునప్పుడు అకస్మాత్తుగా మోకాళ్లు తిన్ననగుచున్నవి. చీలమండలు కీలుసాగి బలముతో కాలిడెక్కలగుండా త్రోపుడునిచ్చి దేహమును పైకి ముందుకు త్రోయుచున్నది. పాదములయొక్క గిట్టలు భూమిమీద పడును. అట్లు పడక ముందే తిన్నగానున్న యీ వెనుకటి మోకాళ్లు బాగుగా వంగి దాని పాదములు భూమిని విడచి కొంత దూరమువచ్చును. పైకెత్తబడిన వెనుకకాళ్లు నడకలో నున్నట్లు దానంత టదియె యీగక అందలి కండరములచేత బలముతో ముందునకు లాగ బడుచున్నది. అడుగుల త్వరితమును బట్టి యీ చలనము జరుగుచున్నది. భూమిని విడువబోవునప్పుడు వెనుకటి మోకాలు

తిన్ననై అతి తొందరగా లాగుకొనుటవలన ఒకవిధమైన జంటకాళ్లతో దుముకుటయే జరుగు చున్నది. దీనికే పరుగెత్తుట యందురు. ఇటువంటి సమయములలో పశువుకాళ్లు రెల్లపోవును, యనగా పశువుడెక్కనుండి జబ్బకు పోవు నరము చెదరును. పశువు రెల్లపోయినకాలును భూమిమీద ఆనించలేదు. చాల బాధపడును. పశువు మిగుల దీనముగా నుండును. రెల్లపోయిన భాగమందు వాచి వేడిగా నుండును. మనము చేతితో తాకిన యెడల గిలగిల తన్నుకొనును. బాధచే పండ్లుకొరుకును. పశువునకు జ్వరము కూడా నుండును.

—♦ ఆయుర్వేద (Native) వైద్యము ♦—

రెల్లపోయిన భాగమునకు రెండు బిందెల చన్నీళ్లు ధారగా పోయుట మంచిది.

రెండు కుండపెంకులు తీసికొని పశువు డెక్కను నొక్కి నొప్పిగల భాగమందు పెంకులువేసి గుత్తి కిరుప్రక్కల ఒక కొనతో బిగించి ఒకబిందెడుచన్నీళ్లు తీసికొని ధారగా పోయవలెను. ఇట్లు నొప్పి తగ్గువరకు పోయుచుండిన నెమ్మది యగును. రెల్లపోయిన భాగమునకు తవుడు వేయించి కాపులు వేయుట మంచిది.

లేక

వస 1 తు వాము 2 తు పసుపు 1 తు కలిపి నూరి నూనెతో ఉడికించి రెల్లపోయిన భాగమందు మర్దన చేయవలెను.

లేక

సున్నములో చింతపండు కలిపి పట్టువేయును.

లేక

సారాయిలో కోడిగుడ్డు తెల్లసొన కలిపి పట్టు వేయవలెను.

లేక

మునగాకు 2 గుప్పెళ్లు వస 1 తు వాము 6 తు నూనెలో కలిపి ఉడికించి రెండు కట్లు కట్టవలెను.

—♦ వైరూప్య (Allopathic) వైద్యము ♦—

కాలు పైకి ఎగలాగిన వెంటనే చన్నీటిలో అమ్మోనియం క్లోరిడ్ కలిపి ధారగా ప్రతి పూట పోయు చుండినచో తగ్గును.

లేక టర్పెంటైన్ ఒకటి లేక రెండు ఔన్సులు ఆ భాగమునకు వేసి వేడినీటి కాపులు వేసిన తగ్గును. లేక వైట్ లోషను వాడిన తగ్గును.

—♦ సారూప్య (Homoeopathic) వైద్యము♦—

ఆర్నికా లోషనును అప్పు డప్పుడు పట్టించిన తగ్గును. ఇంక ఆర్నికాను ప్రతి మూడు నాలుగుగంటలకు ఒక మోతాదు నీయవలెను. వాపు ఎక్కువగా నున్నచో ఆర్నికాతోపాటు అకోనిటంను వాడవలెను.

—♦ చెమటగుల్ల (Foul) ♦—

స్వభావము (Causes)

పశువులు తిరుగునప్పుడు వాని గొరిజలచుట్టు అప్పు డప్పుడు మన్ను పేరుకొనును. దానిని పరిశుభ్రముగా చేయని యెడల అచ్చట వాచి వేడిగానుండును. ఊట భూములందును, రాతినేలలందును, అరణ్యముల యందును, బీడుభూములందును, తిరుగు పశువులకు తరచుగా ఈ గుల్లలు లేచును. ముఖ్యముగా నివి వెనుకకాళ్లకు వచ్చును. కాలు కుంటిన వెంటనే తగు చికిత్స చేయనిచో ఆ భాగము చీముపట్టి బాధపెట్టును. కాలు భూమి మీద ఆనించలేదు. మేత నీరు మాని విచారముగా నుండును. ఇంకను అశ్రద్ధ చేసిన యెడల పశువు కృశించి మరణ మునకు సిద్ధమగును.

—♦ ఆయుర్వేద (Native) వైద్యము ♦—

గుల్ల పెద్దదిగా నుండి మెత్తబడిన యెడల శస్త్రముచేసి లోపను నీటితో కడిగి మందులు వాడవలెను. తరువాత ఆ గాయముపైన ఒక దట్టమైన గుడ్డవేసి జెముడుచెక్క ఆవాలు వాము, సమ భాగములుగా చేర్చి నలగద్రొక్కి వెచ్చజేసి కాయవలెను. ఈ రీతిగా నాలుగు దినములు చేయును.

లేక

ఆముదపువత్తి వేసి పొడిసున్నము అద్ది కట్టవలెను.

లేక

ముండ్లతోటకూర వెచ్చనిది ఉదయ సాయంకాలము లందు కట్టవలెను.

లేక

నల్లవుమ్మెత్తాకుపసరు, ఉప్పు మెత్తగా నూరి 3 దినములు కట్టు కట్టవలెను.

—♦ వైరూప్య (Allopathic) వైద్యము ♦—

శస్త్రము చేసిన తరువాత మురికిని లాగుటకు హైడ్రోజన్ పరాక్సైడ్‌ను ఉపయోగించవలెను. తదుపరి టించర్ అయోడిన్ గాని, కార్బాలిక్ ఆయిల్ గాని, క్యాంఫర్ లినిమెంటును గాని వాడిన బాగుగా పనిచేయును.

—♦ బెణుకులు (Sprains) ♦—

పశువు కాలియొక్క ప్రతికీలు రెండుగాని, అంతకు పైనగాని యెముకలతో గూడి నారవంటి తాళ్లతో కట్టబడియుండును. ఈ త్రాళ్లనే టెండెన్సు అందురు. ఈ త్రాళ్లు కీళ్లను తొలగనీయకుండ బంధించి యుండును. పశువుకాలు జారినను, తప్పటడుగులు వేసినను, అధిక వేగముగ పరుగెత్తినను, అధికమైనబరువులు లాగినను ఈ టెండెన్సు [పట్టుడు నరములు] కొలదిగనో గొప్పగనో విస్తరించి సాగినయెడల బెణుకుట యందురు. బెణికిన కొంచెము సేపటికి ఆ భాగము వాచి నల్లబడును. పైచర్మము పగలనిచో మొదటనే రంగుమారినట్లు కనబడును. రెండు మూడు దినములైన తరువాత చుట్టునుండు చర్మము నలుపుగానైనను, ఎరుపుగా నైనను కొంచెము పసుపువర్ణ

ముగా నైనను ఉండును. బెణికినచోటనుండు రక్తము అటునిటు చెదరుచుండును. గనుక వాచుటయు నల్లబడుటయు తటస్థించును. పశువులకు సామాన్యముగా మణికట్టు, మోకాళ్లు, జబ్బలు వీమనమలుగు మొదలగు అవయవములు బెణుకుచుండును. ఒకప్పుడు అపాయములు, సంభవించిన యెడల ఎముకలు గూటినుండి తొలగక కీళ్ళ మీాదనుండు సంధి బంధములు కండరములు మొదలగునవి మెలికలు తిరిగి నలిగి బాధను కలిగించును. అట్టి బాధలకు బెణుకులని పేరు.

—♦ ఆయుర్వేద (Native) వైద్యము ♦—

బెణికిన అవయవమును స్థిరముగానుంచవలయును. కదలనీయరాదు. బెణికినభాగమునకు తడిగుడ్డచుట్టి తడపవలెను. ఇట్లుతడిపినచో ఆభాగము బిగియును. కొందరు వేడినీటికాపులు బెణికినభాగములకు కాపుతీయుదురు. వేడినీటికాపులకంటె ఇసుకకాపులు చాలశ్రేష్టము. బెణికిన భాగమును చాలా కాలము వాడుకచేయనియెడల ఆ అవయవము బిగిసిపోవును.

ముద్దకర్పూరము— 1 తు కొబ్బరినూనె - పావుసేరు కలిపి బెణికినచోట రుద్దవలెను.

లేక

హారతికర్పూరము—1¼ తు కర్పూరతైలము - 6 తు. సబ్బు - 2 తు. కలిపి మర్దనచేయవలెను.

లేక

పచ్చిసెముడుచెక్కనుతొక్కి బెణికినచోట కట్టవచ్చును.

లేక

రావిచెక్క మెత్తగానలగ్రొక్కి యెండబెట్టిచూర్ణము చేసి నీటిలో కలిపి బిళ్లచేసి బెణికినచోట కట్టుకట్టి ఆకట్టు పైన చన్నీళ్లు ధారగా పోయవలెను.

లేక

కోడిగుడ్డు సొనతో మంచినూనె కలిపి పట్టువేయుము.

లేక

మంచిఘాటయిన సారాయి ఆరగా ఆరగా రుద్దుచుండవలెను. బెణికిన అవయవమునకు ఎన్నిచికిత్సలుచేసినను లొంగని యెడల బొత్తులు పెట్టవచ్చును.

—♦ వైరూప్య (Allopathic) వైద్యము ♦—

అంగుఎంటంపంబ్లంఅసిటేట్‌నుగాని, బ్లుఆయంటుమెంటు గాని, టర్పెంటైన్‌నుగాని, బోరికుఆయంటుమెంటుగాని, జింకు ఆక్సైడ్ ఆయంటుమెంటుగాని ఆయా బెణుకులకు మర్దన చేయుచు వేడికాపులు తీయుచుండిన యెడల తగ్గును.

—♦ సారూప్య (Homoeopathic) వైద్యము ♦—

పశువునకు విశ్రాంతి నీయవలెను. ఆర్నికాలోషను గుడ్డమీదముంచి పైనవేసి దానిపైన ఫ్లానలుగుడ్డవేసి ఒక మాదిరి బిగింపుతో కట్టుకట్టవలెను. ఆర్నికానే ప్రతి మూడు నాలుగు గంటలకు ఒకమోతాదు లోపలి కీయవలెను. వాపు ఎక్కువగానున్న యెడల ఆర్నికాతోపాటు ఎకోనిటం కలిపి ఈయవలెను. వేడికాపులు తీయుచుండవలెను.

మోర్లుదిగుట

పశువును మితముతప్పి మేపుటవలనను, చర్మములో నుండు బలహీనతవలనను, దుమ్ము, తేమ వగైరాల కొట్టములో నుండుటవలనను, తదితర వాతరోగములవలనను ఈ వ్యాధి కలుగుచున్నది. వెనుక మోకాళ్ళుగాని ముందు మోకాళ్ళు గాని వాపుచెందును. ఈవాపును తాకినయెడల గట్టిగ నుండును. మరికొన్నిటికి మెత్తగ నుండును. నడచునపుడు కాళ్ళు వంగ నీయవు. ఆవాపులదగ్గర దురదఉండును. ఆరంభములో పశువు మోకాలిచిప్పలచుట్టు గుండ్రని వాపుండును. ఈవాపు వృద్ధి చెంది కాలికిందిి భాగమునకుకూడ సోకును.

ఆయుర్వేద (Native) వైద్యము

జిల్లేడుపువ్వు, ఇప్పపిండి, ఉల్లిపాయలు సమభాగము లుగాచేర్చి మెత్తగానూరి బిళ్ళవలెచేసి పశువుమోకాళ్ళ మీద కట్టవలెను.

ఉప్పు, వెల్లుల్లిపాయలు, పెద్దజెముడు సమభాగము లుగాచేర్చి మెత్తగానూరి బిళ్ళచేసి పైమాదిరిగా కట్టవలెను. వారముదినముల కొకసారి విరేచనమునకు మందునీయవలెను.

వైరూప్య (Allopathic) వైద్యము

మోర్లుదిగిన భాగములకు బ్లిస్టర్సు వాడవలెను. లేక లినిమెంట్సునుగాని ఆయంటిమెంట్సునుగాని పూచుచు వచ్చిన తగ్గును.

—♦ మలిమిడి (Sprain) ♦—

స్వభావము (Causes)

దీనినే గుడ్డమలిమిడియందురు. ఇది యొక విధమైన బెణుకు. పశువులకు అప్పుడప్పుడు వచ్చుచుండును. పశువు మోకాలి గుత్తిలోనున్న నరములు సాగును. మన మచ్చట తాకినయెడల పశువు చాలా బాధపడుచుండును. అక్కడ వాపుగా నుండును. మూడుకాళ్ల మీదనే నడచును. తేలికగా బెణికినయెడల కాలు భూమిమీద నిలబెట్టును. ఆ వాపు వేడిగానుండును. ఈనొప్పి వారము లేక పక్షముదినములవరకుండును. ఇక్కడ చెడురక్తము కూడుకొనియుండును. క్రమముగా ఆ వాపుపొక్కి పుండుబడి కుంటును. ఇంక నావాపు పుండుపడకుండ తగ్గవచ్చును.

—♦ ఆయుర్వేద (Native) వైద్యము ♦—

పశువుకాలిగుత్తిలో గుడ్డ కడియముగాచుట్టి మంచి నూనెకాచి గోరువెచ్చనిది పోయవలెను. ఇట్లు పోయుచుండిన యెడల గోరువెచ్చసివేడి నరములకు తగిలి నెమ్మదించును. ఇట్లుచేయక మనరైతులు నూనెలో గుడ్డముంచి కడియముగా చుట్టుదురు. బెణికినస్థలమును కదలనీయరాదు.

ఆముదముతో చిత్రమూలమునూరి వండి ఆవాపులకు రెండుకట్లు కట్టిన తగ్గును.

లేక

చిత్రమూలము సన్నావాలు నూరి ఆవాపునకు మూడు

కట్లు కట్టినవెంటనే తగ్గును. ఇట్లు చేసినయెడల ఆ భాగము పొక్కును. తరువాత వెన్నపూస రాచిన తగ్గును.

లేక

నల్లవుమ్మెత్తాకురసము, ఉప్పు మెత్తగానూరి ఆవాపునకు కట్టవలెను.

లేక

సొంఠి	1 తు	పిప్పళ్లు	1 తు
మిరియాలు	1 తు	చిత్రమూలం	1 తు

నూరి ఆముదములో కలిపి వండి గోరువెచ్చనిది కట్టవలెను.

లేక

గాలిమిడాకు గుప్పెడు మిరియాలు 2 తు. మెత్తగా నూరి ఆముదముతో కలిపి వండి కట్టవలెను.

—♦ వైరూప్య Allopathic) వైద్యము ♦—

వాపునకు అప్పుడప్పుడు టర్పెంటైన్ రుద్దుచుండిన తగ్గును. లేక టింక్చర్ అయోడిన్ రెండువేళల రాసినతగ్గును. లేక టర్పెంటైన్‌లో ముద్దకర్పూరము, సోపు, అమ్మోనియా ఫార్టస్‌కలిపి రాసిన తగ్గును.

—♦ సారూప్య (Homoeopathic) వైద్యము ♦—

మలిమిడిగల భాగమునకు వేడికాపులుతీయుచు ఆర్నికాలోషనుగాని, రూస్టాక్సులోషనుగాని దినమునకు రెండు మూడు పర్యాయములు వాడిన తగ్గును.

గిట్టలకు కుళ్లుపుట్టుట

పశువునకు కాలిగొట్టుపడుటవలనగాని, తదితరవ్రణములవలనగాని, మోటారుకారు, బండిమొదలగునవి గిట్టల మీదుగా పోవుటవలనగాని, రేకులుపడి గిట్టలు తెగిపోవుటవలనగాని, గాయములకు చేతగాని చికిత్సలు చేయుటవలనగాని, ఈ కుళ్లుడు పుట్టును.

ఆయుర్వేద (Native) వైద్యము

ఈవ్యాధికి చికిత్సచేయుట చాలకష్టము. ప్రతిదినము కట్టుకట్టవలెను. కుళ్లకుండనుండు పదార్థములువేసి చికిత్స చేయవలెను.

ముద్దకర్పూరము—2 తు వస-1 తు వ్యాసులైను-2 తు కలిపి అచ్చట రాయవలెను.

లేక

బోరిక్ ఆసిడ్ అను తెల్లనిపొడివేసి కట్టుకట్టవలెను.

లేక

జీడివిత్తులు సేరు తెచ్చి త్రొక్కి చమురు తీయవలెను. తరువాత సేరు గొర్రెక్రొవ్వు, అర్థసేరు మైనము, అర్థసేరు ఆవునెయ్యి, అర్థసేరు నువ్వులనూనె, అర్దసేరు ఆముదము, తీసికొనివచ్చి పైచమురు కలిపి కాచవలెను.

తరువాత పశువుగిట్టను రక్తమువచ్చునట్లు కుళ్లుతీసివేసి దానిపైన చురుక్కుమనునట్లు కాచినతైలము పోయవలెను. తరువాత మైనము బిళ్ళగాజేసి దానిపైనవేసి మర్రియాకు వేసి

కట్టుకట్టవలెను. ఆకట్టు మూడుదినములుంచి నాల్గవనాడు ఇదివరకు చెప్పిన లోషనుతో కడిగి మరల మైనపుబిళ్ళవేసి కట్టు కట్టవలెను. పుండుమానువరకు నిట్లే చేయవలెను.

—♦ వైరూప్య (Allopathic) వైద్యము ♦—

ఇదివరకుచెప్పిన లోషన్సుతో కడిగి కార్బాలిక్ లినిమెంటుగాని, క్యాంఫర్ లినిమెంటుగాని, అయిడోఫారంగాని వాడిన తగ్గును.

—♦ సారూప్య (Homoeopathic) వైద్యము ♦—

ఆర్నికాలోషనును గిట్టలలోని కుళ్ళుడుపోవుటకు వాడవచ్చును. శ్వాంగినేరియా అనుమందును గిట్టకంతటికి వాడిన బాగుగా పనిచేయును.

—♦ కాలిగోట్టు ♦—

పశువును నాగలికట్టి దున్నునపుడును జీతగాడు నాగలి మేడిసరిగా పట్టుకొనకపోవుటచేతగాని యేమరుపాటున దున్నుటచేతగాని పశువుల కాలిడెక్కలకు నాగలికఱ్ఱు గుచ్చుకొనిన యెడల పశువునకు ప్రాణాపాయముకూడ రాగలదు. ఈగాయముచే పశువు చాలవిచారముగా నుండును. తగినచికిత్స చేయనిచో కాలు చెడిపోవును. కాలు నీరుపట్టి వాచును. పోటుండును. పశువు నడువజాలదు. లోతుగాయమునకు వెంటనే చికిత్స చేయనిచో ధనుర్వాతముసోకి మరణించును.

—♦ వైరూప్య (Allopathic) వైద్యము ♦—

ఆ గాయమునకు ఈగలను మునరనీయరాదు. చాల

జాగ్రత్తగానుంచవలెను. గాలి ప్రవేశించకుండ కట్టు కట్టవలెను. గాయమును పొటాసియం పర్మాంగనేట్ లోషనుతో గాని తదితరలోషన్నుతో గాని కడిగి టింక్చరు అయోడిన్ స్వచ్ఛమైనది వేసి దానిపైన బోరిక్ ఆసిడ్ అను తెల్లనిపొడివేసి కట్టు కట్టవలెను. వాపులున్నయెడల వేడికాపులు కాయవలెను.

లేక

నల్లజీడిగింజకాల్చి ఆ భాగమునకు అంటించవలెను.

లేక

గాయపాకువేసి నాలుగుకట్టులు కట్టవలెను.

పశువుకాలిడెక్కలకు మేకు గుచ్చుకున్నయెడల జాగ్రత్తగాతీసివేసి నీరుపట్టకుండ చేయవలెను.

కాల్చినయిటుకరాతిమీద గుడ్డ మడతలుగా పెట్టి దానిపైన చన్నీళ్లు ధారగా పోయుచుండవలెను. ఈప్రకారము మూడు నాలుగుదినములు చేయవలెను.

లేక

టింక్చర్ అయోడిన్ ఆ వాపునకు రాయుము.

ఇసుకతో వేడికాపులుతీయుట మంచిది. వాము, వెల్లుల్లిపాయలు నూరి నాలుగుకట్టులు కట్టుము.

—♦ సారూప్య (Homoeopathic) వైద్యము ♦—

కేలెండ్యూలా లోషనుతో ఉదయ సాయంకాలములందు శుభ్రముగా కడుగుచుండవలెను. చీము పట్టినప్పుడు క్లొర్సెల్ సబ్లిమేట్ ను ఔన్సు నీటిలోకలిపి ఇంజెక్షన్ చేయవలెను. లోపలికి సిలీసియాఅను మందును వాడవలెను.

—♦ మందగుది (String Halt) ♦—

పశువునకు ఈ వ్యాధి వాతమువలన వచ్చును. కాళ్లు ఈడ్చుచుండును. కొన్నిటికి తేలికగా తగులుటవలన కొద్దిగా కుంటుచుండును. వ్యాధిముదిరినకొలది కాలు పైకిలాగుకొని నడువలేకపోవును.

—♦ ఆయుర్వేద (Native) వైద్యము ♦—

వాము- 15 తు	దిరిసెనచెక్క- 15 తు
సొంటి- 12 తు	చేదుపొట్లకాయలు- 10 తు
పొగబంతిచెక్క- 13 తు	చేదుబీరకాయలు- 12 తు

పెన్నేరువేరు- 10 తు

ఇవన్నియు కలిపినూరి నిమ్మకాయంత ఉండలుచేసి రెండుపూటల తినిపించవలెను.

—♦ వైరూప్య (Allopathic) వైద్యము ♦—

రెక్టిఫైడ్‌స్పిరిట్‌టింక్చర్ అయోడిన్‌ను రక్తనాళమునకు ఇంజెక్షన్‌యిచ్చిన తగ్గును.

—♦ సారూప్య (Homoeopathic) వైద్యము ♦—

ఈ వ్యాధి సామాన్యముగా మందులకు లొంగదు. నక్సువామికా, సిమిసిఫ్యూగను, వాడిన కొంతవరకు పనిచేయును.

—♦ గిట్టలపగుళ్లు ♦—

పశువులను బండ్లుకట్టి రాతినేలలందు కంకరరోడ్లమీద తోలుటచేతను, దీర్ఘ ప్రయాణములు చేయుచుండుటచేతను, సరియయిన నాళములు డెక్కల అడుగు భాగమున కట్టించక

పోవుట చేతను, పశువుల గిట్టలు అరిగిపోవుట చేతను ఈ వ్యాధి కలుగుచుండును. ఈ వ్యాధి ముందరికాళ్లకును వెనుక కాళ్ళకును అప్పుడప్పుడు వచ్చుచుండును. గొరిజలు పగిలి వాపు పుట్టును. ఆ బాధచేత పశువు అడుగువేయ జాలదు. అజాగ్రత్తగా నున్నచో ఆవాపు పుండుగా మారి గిట్ట లూడిపోవును.

—♦ ఆయుర్వేద (Native) వైద్యము ♦—

(1) వేడినీటిలో ఉప్పుకలిపి డెక్కలమీద పోయుము.

(2) గుగ్గిలము మైనము లక్క సిందూరము ఒక్కొకటి పావుతులము వంతున తెచ్చి మెత్తగానూరి పొడిచేసి నూనెలో కలిపి కాచి డెక్కలలో పోసి దానిపై కాచినవేడియిటుకరాతి పొడుముతో కాచవలెను.

(3) ముండ్లతోటకూరఆకు తెచ్చి ఉడికించి వెచ్చనిది కట్టవలెను.

(4) కరక్కాయపొడి, క్రొత్తసున్నము పటికబెల్లము సమానముగా తెచ్చి మెత్తగానూరి నొప్పిగల గొరిజలకు పట్టించి ఉప్పు నీటితో కాచవలెను.

(5) తవుడు నీరు చిక్కగా కలిపి ఉడికించి దినమునకు ఒకసారి కట్టవలెను.

(6) గుగ్గిలము బెల్లము నెయ్యి మైనము కలిపి రాయవలెను.

(7) నిమ్మరసము సైంధవలవణము మేకపాలు జిల్లేడు పాలు గుగ్గిలము ఆవువెన్నతో కలిపి రాయవలెను.

వైరూప్య (Allopathic) వైద్యము

జింకు ఆక్సైడ్ ఆయంటుమెంటుగాని సింపిల్ ఆయంటు మెంటుగాని బోరికు ఆయంటుమెంటుగాని వాడిన బాగుగా పనిచేయును.

సారూప్య (Homoeopathic) వైద్యము

సమీపములోనున్న వెంట్రుకలను కత్తిరించవలెను. వేడినీటితో కాపులుతీసిన పగుళ్ళలోనున్న మురికి పోవును. 15 లేక 20 నిమిషములు కాపులుతీసినతరువాత పరిశుభ్రముగా కడుగవలెను. ఈవ్యాధి ఎక్కువగా నున్నయెడల అవిసెగింజలు ఉడికించి కట్టుకట్టవలెను. ఆర్సెనికంను రెండు గ్రెయినులు మోతాదువంతున ఉదయ సాయంకాలములందు ఈయవచ్చును. సల్ఫర్ నుగూడ లోపలికి వాడవచ్చును. పొడి ప్రదేశమున పశువును కొంచెము సేపు తిప్పవలెను.

గిట్టల సందున దుర్మాంసము పెరుగుట

గిట్టలకు దెబ్బతగిలినపుడు తగుచికిత్స చేయునపుడుగాని కాలిగొట్టుపడి గిట్టచీలినపుడుగాని, యేదెబ్బయిన తగిలినపుడు శస్త్రముచేసి సరిగాచికిత్స చేయునపుడుగాని, ఈదుర్మాంసము పెరుగుచుండును. పశువు పనిచేసినపుడు గిట్టలసందున నున్న దుర్మాంసమునకు పుల్లలు, గడ్డలు, గుచ్చుకొని బాధనొందును. దుర్మాంసము పెరిగి బాగుగాముదిరిన యెడల శస్త్రము జేయుట చాలకష్టము. కాబట్టి యిటువంటి పశువునకు వెంటనే దుర్మాంసమునకు చికిత్సచేయుట మంచిది.

ఆయుర్వేద (Native) వైద్యము

మీ తాలూకా వెటరినరీ డాక్టరుగారితో శస్త్రము చేయించి తగుచికిత్స చేయించవలెను.

అట్లువారు దొరకనిచో

దుర్మాంసమును పదునైనకత్తిచే కోసివేసి దానిపైన

ముసాంబ్రము—1 తు పటిక—1 తు

తెచ్చి పొడిచేసి జిల్లేడుపాలలో కలిపి నూరి కోసినభాగమందు వేసి కట్టుకట్టవలెను.

లేక

హరిదళము:—2 తు కవిరి-2 తు కరక్కాయలు 2 తు కరిదూపము— 4 తు ఉశిరికపప్పు— 3 తు ఉత్తరేణి చెక్క—6 తు.

కాల్చిపొడిచేయగా వచ్చినది మూడుతులములు తీసికొని మెత్తగనూరి ఆముదముతో కలిపి మలాముగా వండి దానిపైన వేయవలయును.

పురుగుతొలుచుట

పశువుచర్మముక్రిందనుండు రక్తనాళములో ఈ పురుగులుచేరి చర్మమును తినును. ఈపురుగులు తొలవగనే రక్తము కారుచుండును. ఇట్లు శరీరమంతటనుకూడ తొలచుచుండును. ఒక్కొక్కప్పుడు నెత్తురుకారుచుండుటచూచిన చాలా భయంకరముగానుండును. దీనివలన పశువునకు ప్రమాదములేదు. గాని ఆ గాయముపై యీగలువ్రాలిన యెడల పుండ్లయి

పురుగులుపడి పశువును బాధించును. కాబట్టి ఆరంభములోనే చికిత్సచేయవలెను.

—♦ చికిత్స ♦—

మైలుతుత్తపు నీరుగాని, పటికపొడిగాని, అద్దుచుండవలెను. లేక వసపొడి అంటించవలెను. గంగసిందూరము వెన్నయుకలిపి రాయవలెను. మైలుతుత్తము దొండాకుపసరు కలిపి రాయవలెను.

లేక

పురుగుతొలచునపుడు నెమ్మదిగా పట్కారుతో పట్టుకొని లాగవలెను.

—♦ పులిపిరికాయలు ♦—

పశువుశరీరముమీద ఈపులిపిరికాయలు వాటంతటవే పుట్టును. కొన్నికాయలు వాటంతటవే ఊడిపోవును. వాటిని కోయరాదు. అట్లు కోసిన రక్తమునాపుట చాలకష్టము. ఈకాయలు రక్తనాళము నాక్రమించి యుండును. ఇవి చర్మమున కెత్తుగా నుండిన యెడల బలమైనదారముగాని, గుఱ్ఱపువెంట్రుకలుగాని తెచ్చి గట్టిగాచుట్టి జారకుండ ముడివేయవలెను. కొన్నిదినముల కవియె వాటంతటవి యూడిపడును.

—♦ మెడనరము పట్టుట ♦—

దీనినే మిడియందురు. సాధారణముగా రైతులు ఎద్దులతో పందెములు వేసికొని బండ్లమీద ధాన్యముగాని గడ్డి

గాని బరువుగాని వేసి బురదగానుండు కాలువలలో లాగించె దరు. అటువంటి సమయములలో పశువునకు మెడనరము సాగి ఒక విధమైన నొప్పిని కలిగించును. అప్పుడు మెడ నటునిటు త్రిప్పజాలదు. ఏపని చేయ జాలదు. మేతమానును. మందమతి గానుండును. క్రమేణ తెలివి తప్పిపోవును.

—♦ చికిత్స ♦—

ఆముదముగాని వ్యాసుతైనుగాని నొప్పిగల భాగ మందు మంట పుట్టునట్లు తోమి వేడిఇసుక కాపులు తీసిన తగ్గును. ఈప్రకారము బాధతగ్గువరకు చేయవలెను. ఇది నాప్రత్యక్షానుభవము.

లేక

కొమ్ములసందు మొదలుకొని తోకముడివరకు ఒక దారముచే కొలతతీసి ఆదారమును మడతవేయవలెను. మడ చినదారమును మరల కొమ్ములసందునుంచి వెన్నుమీాదికి కొలత వేయగా మొదటికొలతలో సగము అగును. ఆచోట గుర్తు పెట్టి వెన్నుకు అడ్డముగా ఆగుర్తుమీాద వాతవేయవలెను.

లేక

జిల్లేడువేరుపొడి వేపనూనెలో కలిపి నొప్పిగలచోట మర్దనచేయవలెను.

లేక

జెముడుపాలు ఆముదముకలిపి మర్దనచేయవలెను.

లేక

వెన్నలో దుష్టుపాకు పసరు కలిపి రుద్దవలెను.

లేక

మెడకు పెద్ద దుంగకట్టి చెరువులో యీడించిన తగ్గును.

—♦ తోకమాద (Cancerous tail) ♦—

దీనినే తోకగురుజు అందురు. పశువుతోకయొక్క కుచ్చుండుస్థానమునందు ఈ వ్యాధి పుట్టును. కుచ్చుపై భాగమంతయు నల్లబడి వెంట్రుక లూడిపోవును. తోకచివరభాగమున ఉంగరమువలె మెలికలు తిరిగి బిరుసుగానుండును. క్రమముగా తోకకుచ్చువెంట్రుక లూడిపోయి మొండితోకగానుండును. పశువు సరిగా మేతమేయక వెఱ్ఱిచూపులు చూచుచు తిరుగుచుండును.

—♦ చికిత్స ♦—

పశువుతోక చివరభాగము కత్తితో తెగగొట్టి గోరువెచ్చని నేతిలో ముంచవలయును. తరువాత కలబందమట్టలు, సైంధవలవణము, ఆవాలు, అల్లము సమభాగములుగా తెచ్చి నూరి పులికలిలో మూడుదినములు నానవేసి పూటకు గొట్టము తాగించవలెను. వెండ్రుకలు మొలచుటకు ఉమ్మెత్త నీలి మందును నూరి 4, 5 దినములు రెండుపూటలు పట్టించుచుండవలెను.

లేక

తోక తెగగొట్టినప్పటికి కూడ మరల తోక చెడిపోవుచుండును. కాన ఎక్కడకు తోక కుళ్ళి ఎండిపోవునో అంత

వరకు అనుమానములేకుండ తెగగొట్టి నూనెలోముంచవలెను. తరువాత టింక్చర్ అయోడిన్ ఆ పుండుకు రాయవలెను. ఈగల ముసరనీయరాదు.

వైరూప్య (Allopathic) వైద్యము

ప్రతిదినము లోషనునీటితో కడుగుచు టింక్చర్ అయోడిన్ ఘాటయిన కార్బాలిక్ ఆయిల్‌గాని రాయుచుండిన తగ్గును. లేక ఫార్మలిన్ ఆయంటుమెంటునుగాని ఫినైల్ ఆయంటుమెంటులో కొద్దిచుక్కలు కార్బాలిక్ ఆసిడ్ కలిపిగాని రాసిన తగ్గును.

కొమ్ముమాద (Cancerous horn)

పశువుయొక్క కొమ్ములు మనచేతివ్రేళ్ళకును, కాలి వ్రేళ్లకు నుండు గోళ్ళలోని పదార్థముతో నిర్మింపబడినవిగా నున్నవి. ఇట్టికొమ్ములు జంతువులయొక్క యావజ్జీవమును పెరుగుచుండును. ఆకస్మికముగా నూడవలయునేగాని తమంతట ఊడవు. ఒకానొకప్పు డేదైన దెబ్బతగిలినపుడు ఇట్టికొమ్ము లూడి పోవును. కొమ్ము తిరిగి క్రిందపడినపుడు నిజమైన కొమ్ము అమర్చబడియుండును. ఆకాయచుట్టును స్పర్శగ్రహణ శక్తిగల చర్మ మమర్పబడి యుండును. దానియం దసంఖ్యాకములగు నాడులును, రక్తవాహికలును గలవు. నిజమైనకొమ్మును నఱికినను బాధకలుగనేరదుగాని, ఈకాయభాగము నెంతస్వల్పముగ గుచ్చినను ఎక్కువబాధ కలుగును. కాయచుట్టునుండు చర్మములో నాడులును, రక్తవాహికలు నుండుటచేతనే ఈబాధ

కలుగుచున్నది. ఈ కాయఅడుగుభాగమున మెదడను పదార్థ ముండును.

ఈ మెదడుభాగమునకు చీము సంబంధమైన సూక్ష్మ జీవులు ప్రవేశించి కొమ్ముమీదయను వ్యాధిని కలిగించును. ఈ మీద ఒక కొమ్మునకుగాని, రెంటికిగాని రావచ్చును. తలకు కొంచెము దురదప్రారంభమయి, ఎఱ్ఱని వర్ణముగల బొబ్బలు కనపడును. ఇవి క్రమముగా పసుపువర్ణముగా మారును. ఇవి చిలికి తేనెతుట్టెఆకారమువహించి పొక్కులు కట్టును. ఈపొక్కుల యడుగున పుండ్లుఏర్పడును. ఈవ్యాధిని అశ్రద్ధచేసినయెడల పశువున కపాయము కలుగును. ఇది బహు మొండివ్యాధి. పశువుతలలోనున్న మెదడుకు ప్రవేశించి క్రమ ముగా కొమ్ములోపలి భాగముకూడ తినుచుండును. ముక్కుల నుండి చీముగాని, చీమునెత్తురులుగాని, పడుచుండుటవలన పశువుకొమ్ము వాలిపోవును.

విరిగినకొమ్ము మీదయైన పశువు చాల శుష్కించి పోవుచుండును. ప్రత్యేకముగా ఈ వ్యాధికలిగిన పశువు ఎక్కు వగా బలియుచుండును. పశువునకు కాంతిగలుగును. ఈస్థితిలో పశువు చనిపోవును. నెత్తురుచిగుర్చుమీద నెమ్మదికాదు.

—♦ హెచ్చరిక ♦—

ఈ వ్యాధి సామాన్యముగా చికిత్సకులొంగదు. కాబట్టి ఆరంభములోనే తగుచికిత్స చేయవలయునుగాని కొమ్మువాలిన తరువాత నేమియు లాభములేదు.

అనేకమంది పశువైద్యులు మేము నెమ్మదిచేసెదమని కొంతడబ్బు మందుఖర్చునకని తీసికొని తరువాత మావల్ల కాదందురు. ఇది నా స్వానుభవము.

మన రైతులలో చాలమంది నెమ్మదియగునేమోయని ఆతురతతో అనేక చికిత్సలు చేయించెదరు. కొన్ని మంచి బండిగిత్తలకు వచ్చినపుడు రైతువిచారము ఆతురత చెప్ప వలవికాదు. మాపశుచికిత్సాలయము దగ్గరకుకూడ అపుడ పుడు చక్కని గిత్తలువచ్చును. వాటిని చూచిన నాకే చాల విచారముగ నుండును.

—♦ చికిత్స ♦—

కాని ఇటువంటి వ్యాధిగల పశువుకొమ్ముకోసి ఈ దిగువ చికిత్సలు చేయవలెను.

కొమ్ముకోసి వెంటనే కల్లుబెల్లము వెండుక్రికలు తెచ్చి పైనవేసి యినుపకడ్డీతో కాల్చవలయును. ఇట్లుకాల్చినచో కొమ్ములోపలనుండు పురుగులకు వేడితగిలి చనిపోవును. తరు వాత కాల్చినభాగములో మానువరకు మజ్జిపాలు పోయవలెను. లేక ఇంగిలీకము ఇటుకరాతిపొడుము దంతిచెక్కచూర్ణము కలిపి కొమ్ముగాయములో పోసి కట్టుకట్టవలెను. తరువాత సారాయి చటాకు, కాజఆకురసము చటాకు కొమ్ముకోసిన వైపు చెవిలో పోసి కట్టుకట్టవలెను.

అప్పుడప్పుడు ఫినైల్ద్రావకముతో కడుగుచుండ వలెను.

లేక

వామింటాకు మూడుగుప్పెళ్లు నీరుల్లిపాయలు 2 తులములు, వస 1 తులము తీసికొనివచ్చి నూరి రసముతీసి ఏప్రక్క కొమ్మువారిలినదో ఆప్రక్క ముక్కురంధ్రములలో పోయవలెను.

నల్లజీడిగింజలు నువ్వులుకలిపి పండు జిల్లేడాకురసమును నూరి కొమ్ములచుట్టు పట్టించుము.

—♦ ఆంగ్లేయ Allopathic) వైద్యము ♦—

కొమ్మును కోసివేసి లోషన్సుతో కడిగి ఘాటుగల మందులను వాడవలెను. గట్టిపడుటకు అప్పుడప్పుడు కార్బాలిక్ లోషనును వాడుట మంచిది.

—♦ పార్శ్వపుమూద ♦—

పశువుమెదడులో ఒకవిధమైన సూక్ష్మజీవులు పుట్టిన ఈరోగము కలుగును. దీనినే అర్ధాంగవాతమనియు, పార్శ్వపు వాతమనియు చెప్పవచ్చును. ఈ రోగము శీతలప్రదేశములో నున్న పశువులకు కలుగుచుండును. పశువుమెదడు సగభాగమునకే సోకును.

పశువుతనతలను ఆరంభములో అటునిటు ఆడించుచుండును. ఒకముక్కునుండి మాత్రమే చీమిడివంటి పదార్థముకారుచుండును. చెవిలోనుండి కూడ ఒకవిధమగు ద్రవము స్రవించుచుండును. ఒకకొమ్ముభాగమునకు, కొమ్ముపైపున నున్న చెవికి ముక్కురంధ్రములకు ఈ వ్యాధిసోకును. ఒక కన్ను లోపలికిపోవును. నోటినుండి చొంగపడుచుండును.

ఈ వ్యాధిని ఆరంభములో గుర్తించలేక కొమ్ముమొల్లలందురు. కాబట్టి జాగ్రత్తగ పరీక్షించవలెను. పసుపు పచ్చని, చిక్కని చీమిడి చెవులనుంచి ముక్కులనుంచి పడుచుండును. చాల దుర్వాసన వేయును. వ్యాధిముదిరినకొలదితుట్టెతుట్టెలుగ చీమిడి పడుచుండును. ఈ చీమిడి కోడిగుడ్డులోనుండు పచ్చని ఆకారముగనుండును. పశువు శుష్కించిపోవును. చెవిలోపురుగులు పడును. పశువు చూచుటకు చాల అసహ్యముగా నుండును.

—♦ చికిత్స ♦—

ఈ వ్యాధికికూడ తగిన చికిత్స లేదు. ఇదియును మొండివ్యాధియై యున్నది. ఈ వ్యాధి తగిలిన పశువు 5, 6 మాసములవరకు జీవించును. తరువాత చనిపోవును. కాబట్టి ఈ వ్యాధిగల పశువును ప్రత్యేకస్థలమం దుంచవలెను. ఇది అంటువ్యాధియై యున్నది. పశువుముక్కులను, చెవులను, లోషనునీటితో కడిగి టించ్చర్ అయోడిన్ చెవిలో వేయవలెను.

పశువుకొమ్ములనుండి మూతివరకు చుక్కలు పెట్టవలెను. చెవిచుట్టు మూడుచుక్కలు పెట్టవలెను. ముచ్చిలిగుంటయొద్ద ఒకచుక్క పెట్టవలెను.

—♦ చెవిమాద (Cancerous ear) ♦—

స్వభావము (Causes)

చెవిగూబలో వాతసంబంధమైన పురుగులుపట్టి కురుపులు లేచుటగాని, నరసంబంధమగు అస్వస్థతవలనగాని, ఈ వ్యాధి కలుగును. ఇవి లేచుటచే చెవిమధ్యభాగము, లోపలి

భాగము, వెలుపలిభాగముకూడ వాపుపుట్టును. ఆ వాపువలన పోటు అధికమై బాధ కలుగును. పశువునకు చలిగాలి తగిలినపుడును, అటునిటు తిరుగునపుడును, మేతతినునపుడును నొప్పి గలుగును. ఈవ్యాధికితగిన చికిత్సచేయనిచో కురుపులు పెద్దవై చెవిని వ్రేలాడవేయును. చెవిమొదట చాల వాపుదలనొంది యుండును. చెవిబయిటభాగమునందుకూడ కురుపు లుండును. ఈ కురుపులు ఎఱ్ఱగానుండును. కురుపులు చితికి దుర్వాసన వేయును. ఈగలు ఆ రసిపైనవ్రాలి పురుగులుపట్టును. క్రమముగా చెవిభాగమునంతను పురుగులు తినును. పశువు క్షీణించును. చాల విచారముగా నుండును. ఈ దుర్వాసనను తక్కిన పశువులు పసిపట్టును.

—♦ ఆయుర్వేద (Native) వైద్యము ♦—

ఈ వ్యాధి ముదిరినయెడల నెమ్మదియగుట చాల కష్టము. పెద్దజంతువునకు, విరేచనమునకు మందీయవలెను, చెవిచుట్టు వాపున్నయెడల వేడికాపులు తీయవలెను.

చెవిలో బొక్కెనాకుపసరు పోసి దూదిపెట్టవలెను.

లేక

వామింటాకు ఉప్పుతోనూరి రసము తీసి చెవిలో పోయుము.

లేక

మూర్గొండాకుపసరు 4 తు చిగురుప్పు ½ తు
కరిదూపము ¼ తు

తెచ్చి గోమూత్రముతో కలిపి చెవిలో పోయుము.

లేక

సీమకసిందాకు, రాతిసున్నము నూరి చెవిలో పిండుము.

లేక

వేపనూనె $\frac{1}{4}$ తు. గోరింతాకుపసరు $\frac{1}{4}$ తు.
వేపాకుపసరు $\frac{1}{4}$ తు. మిరియాలపొడి $\frac{1}{4}$ తు.
కలిపి పోయవలెను.

చెవి మొదటి భాగమునందు 5,6 చుక్కలు పెట్టవలెను.

—♦ వైరూప్య (Allopathic) వైద్యము ♦—

హైడ్రొజరీపరాక్సైడ్‌తో గాని, పర్మాంగనేట్ లోషను తో గాని చెవిని కడుగుచు టింక్చర్ అయోడిన్‌లో వేప నూనెకలిపి కొన్ని చుక్కలు వేయుచువచ్చిన తగ్గిపోవును.

—♦ తలమాద (Cancerous head) ♦—

వాతము వలనగాని, తల శుభ్రముగా లేకపోవుట వలన గాని, మెదడులో యేవ్యాధి యైన కలుగుట వలనగాని, పశు వుల కీవ్యాధి కలుగుచున్నది. ఈ వ్యాధి ఒకవిధమయిన సూక్ష్మ జీవివలన కలుగుచున్నది. మెదటి భాగమందు పురుగులుచేరి ఈ వ్యాధి కలుగుచున్నది.

తలలో చీము సంబంధమైన కురుపులు లేచును. ఆరంభ ములో దురద యుండును. ఈకురుపులు ఎరుపురంగుగా నుండును. ఈకురుపులు తామర వలె గుండ్రముగ నుండక వంకరులుగ నుండును. కొంచెము పసుపు వర్ణము గల చీముండును. ఈచీము వలన పశువు భూమి మీద తనతలను అన్చుచు విచార

ముగ నుండును. వ్యాధి ముదిరినకొలది ముక్కులవెంట ఆచీము పడు చుండును. మెదడు క్రిమేణ తేనె తుట్టె ఆకారము వహించి తల మెత్తబడి పశువునకు బాధ యెక్కువై చనిపోవును.

—♦ చికిత్స♦ —

ఆవుపాలు అర్ధశేరు సొంటి 1½ తు వస అరతులము కలిపి ప్రతిదినము ఈ మోతాదు వంతున పక్షము దినములు త్రాగించ వలెను.

తలపైన పురుగులను చంపు మందుచే మర్దన చేయుచుండ వలెను.

లేక

సూరేకారము- ½ తు. నీరు - అర్ధశేరు కలిపి మెదటిపైన పోయవలెను.

గుఱ్ఱపుమూత్రము, నిమ్మకాయరసము, హారతికర్పూరము కలిపి రాయుము.

గంధకపుపొడి- 2 తు. మైలతుత్తముపొడి- 1 తు. పటికపొడి- 1 తు. వ్యాసులైను- 5 తు. కలిపి పూయుము.

—♦ వైరూప్య (Allopathic) వైద్యము ♦—

కార్బాలిక్ అయుంటుమెంటుగాని, లేక కాపర్ సల్ఫేట్ ఆయుంటుమెంటుగాని లేక అయోడిన్ అయుంటుమెంటుగాని రాసిన తగ్గును.

పంపరవాపు (Scrofulous Tumours)

పశువు చెవిక్రిందుగా మెడకును, దవుడ క్రిందుగా నుండు స్థానమునందును ఈవ్యాధికలుగును. ఈవాపుతరచుగా చలిగాలి తగులుటచేత కంఠమువరకు వ్యాపించును. గడ్డలు గడ్డలుగా లేచి వాచును. ఈ వాపుగల భాగము గట్టిగ రాయి వలెనుండును. అందువలన వెంటనే చేయనిచో ఆవాపు పెద్ద పుండ్లుగా మారి పశువున కూపిరియాడక చనిపోవుటయు గలదు.

చికిత్స

దీనికి వేడికాపులు తీయవచ్చును.

లేక

చవుడు సున్నము కలిపి వెన్నువెంటచుక్కలు పెట్ట వలెను.

లేక

తురకవేపాకు నీటిలోవేసి కాపులు తీయవలెను.

లేక

బండి గురివిందాకు పసరు పావుసేరు, సున్నము 4 తు. కలిపి వాపులకు రాయవలెను.

లేక

చింతపండు పులుసు - అరసోలెడు సున్నిపిండి గిద్దెడు కలిపి రాయవలెను.

ఇదివరకు కల్లవాపులకు చూపించిన రీతిగా ఈవ్యాధికి కూడ వాతలు వేయవచ్చును.

చేరువాపు

ఇదివరకున్న పాతగాయములలో సూక్ష్మజీవులు చేరుట వలనగాని చలిగాలికి లోనగుటవలనగాని చేరుయొక్క రేగు దలవలనగాని గనేరియావ్యాధివలనగాని అతిమూత్రవ్యాధివలన గాని ఈవాపు కలుగవచ్చును.

లక్షణములు

మగపశువుఅంగముమీదగాని లేక అంగముమీద నుండు తిత్తిమీదగాని వాపుపుట్టును. అది క్రమముగా పెద్దదై చితికి పుండగును. పశువు చాల బాధపడుచుండును. అప్పు డప్పుడు కండ్లనుండి నీరుగార్చును. వాపు ఎక్కువైనకొలది పశువు నడువజాలదు. మూత్రకోశమువాచును. మూత్రము పోయలేక బాధపడుచుండును. ఈవ్యాధి పేగులకుకూడ వ్యాపించును. ఇట్టి సమయములో పశువునకు అపాయము కలుగును.

చికిత్స

ఆరంభములోనే ఈవాపునకు వేడికాపులు తీయుట మంచిది. తేలికయగు ఆహారపదార్థములు పెట్టుచుండవలెను.

నల్లజీలకఱ్ఱ - 4 తులములు ఉప్పు - 1 తులము

నల్ల ఉమ్మెత్తాకు రసములో మెత్తగానూరి కుండలో

పోసి ఉడికించి ఆతైలమును వాపునకు రాయవలెను. తరువాత పిడకనిప్పుచే కాచవలెను.

లేక

చిన్నపిల్లల నీరుడు- 2 భాగములు ఉప్పు- 1 భాగము కలిపి ఆ నీరుడు బాగుగా ఇగురనిచ్చి అందులో ఉప్పు- 2 తు. ఉత్తరేణిభస్మం- 1 తు. కలిపి పశువునకు దాణాగా పెట్టుచుండవలెను.

లేక

గచ్చాకు- 5 పిడికెళ్లు ఆవాలు- 1 తు. నల్లజీలకఱ్ఱ-1 తు. వెల్లుల్లిపాయలు- 1 తు. తొ్రిక్కి ఉండలుచేసి దినమునకొకటి వంతున తినుపించుచుండవలెను.

—♦ అఱ్ఱువాపు (Yoke gall) ♦—

ఎద్దు లెక్కువగా బరువులు మోయుటవలనను బురద నేలలలో బండ్లులాగుటవలనను, విసుగువిరామము లేక రాత్రిం బవళ్లు బండిపని చేయుటవలనను, మెడమీద ఆనెడికాడి గరుకుగా నుండుటవలనను, పగ్గపు రాపిడివలనను, బండి ముందు వెనుక బరువులు సమానముగ లేకపోవుటవలనను, అచ్చటి చర్మము ఒరసికొని పోవుటవలనను, క్రొత్తదూడలను కలుపునపుడు మెడమీదకాడి ఆనెడు ప్రదేశమందు, చెమట ఎక్కువగా పట్టుటవలనను, పశువుచర్మము ఎక్కువగా బిరుసుగా నుండుటవలనను ఈవాపు కలుగుచున్నది. కొన్ని వాపులు మెత్తగా నుండును. మరికొన్ని. గట్టిగా నుండును.

ఆస్థలములలో ఆరంభమందు దురదగానుండి క్రమముగా అది గట్టిపడి వాపుగా పైకి కొంచెము తేలును. ఈవాపు నానాటికి పెద్దదియై పెద్దగుమ్మడికాయంత పరిమాణము కలదగును. ఈవాపులో చెడునీరుండును. మరికొన్ని వాపులు గట్టిగానుండి పశువు పనిచేయలేక మెడ నటునిటు త్రిప్పుచుండును. బలవంతముమీాద పనిచేసిన యెడల మెడ నటునిటు త్రిప్పలేక మిక్కిలి బాధపడుచుండును. మిగుల విచారముగా నుండును. గట్టిగానుండి వాపు కొన్నిదినములవర కుండి పగిలి రసికారును. గుమ్మడికాయవలె నుండు వాపును శస్త్రము చేసినచో దానినుండి మురికినీరుగారును. ఈనీరు తగ్గిన తరువాత పశువునకు బాధతగ్గును. కొన్నిదూడలకు గంటి అట్టువాపు కలుగును. ఈవాపు కొ్రత్తచేసి అట్టుమీాద పుండుపడును. ఈపుండు పొరలు పొరలుగా నుండి ఎరుపురంగుగా నుండును. అది త్వరగామానదు. కాని అట్టువాపువలన పశువులకంతప్రాణాపాయములేదుగాని మిగులబాధనొందును.

—♦ చికిత్స ♦—

గట్టిగానుండు వాపులకు వెంటనే ఇసుకవేయించి కాపులుతీసిన వెంటనే తగ్గును.

వాపు కురుపుగా తేలి పుండయి పగిలినయెడల పటికి నీటిచే కడగవలెను.

అట్టులయందు ఎరుపు, నలుపు, తెలుపు రంగులుగల కొయ్యగండలు పెరిగినయెడల శస్త్రముచేసి తరువాత

కల్లుబెల్లము తలవెండ్రుకలు మెత్తగానూరి ఆ పుండుపైన పెట్టి అగ్నిచే కాల్చవలెను.

—♦ వాపులకు ♦—

బండిగురివెందాకుపసరు- 6 తు. తడిరాతిసున్నము- 2 తు. కలిపి రాయుము.

లేక

బిళ్లడుమసి- 2 తు. నిమ్మకాయంత వెన్నపూస కలిపి ప్రతిదినము వాపునకురాయుము.

లేక

వరిపొలములందుండు నత్తలలో తెల్లనివి తెచ్చి కాల్చి సున్నముచేసి ఆముదములో కలిపి రాయుము.

లేక

బొంతజెముడుపాలు గిద్దెడు ఆవుపేడరసము 3 గిద్దలు కలిపి వాపునకు పట్టించుము.

లేక

కొందరు ముక్కుకొననుండి తోకతుదివరకు త్రాటిచే కొలిచి ఆత్రాటిని సగభాగముచేసి మరల కొలిచి అస్థలమందు చురకలు వేయుదురు.

—♦ గంగడోలుక్రిందవాపు (Amasarca) ♦—

ఈ వాపు వాతదోషమువలన వచ్చునని నా యభిప్రాయము. ఈ వాపు ముఖ్యముగా పశువు ముందురెండు కాళ్లమధ్య పైభాగమున వాచును. దీనినే మనవారు పేడ

పురుగుకుట్టుటవలన కలుగునని తలంచెదరు. ఈ వాపువలన పశువున కేమియు అపాయములేదుగాని వ్యాధిముదిరి వాపు పగిలినయెడల క్రమేణ తగ్గును.

ఆరంభములో కొంచెము వాపుండును. దినదినమునకు వ్యాధి పెంపొంది పశువుయొక్క గొంతుమొదలు గంగడోలు వరకును, ముందుకాళ్ళను వాచును. తగినచికిత్సచేయక ఆవిధముగనే యుంచినచో ఈ వాపు చాలపెద్దదై పశువునకు బాధ కలిగించును. క్రమముగా వాపు ఎక్కువగుచుండును.

—♦ చికిత్స ♦—

ఒక పదునైన చాకుతోగాని, సారముల్లుతోగాని ఆ వాపుపైన నెత్తురువచ్చునట్లుగా గీయవలెను. తరువాత ఉడికించిన పేడరసమును, ఆ వాపుమీద చీపురుకట్టచే కొట్టవలెను. కాని కొందరు వైద్యులు ఆ వాపును కత్తిచే చీల్చుదురు. వెంటనే రక్తము ఎక్కువగాకారి గాయముపెద్దదగును. మరల వెంటనే చెడునీరుచేరి పశువును బాధించును. ఇటువంటి సమయములలో వేడికాపులు తీయుటమంచిది.

బండిగురివెందాకుపసరు నీరుసున్నముతో నూరి పశువు వాపునకు పట్టించ వలెను.

లేక అవిసె ఆకు నీరుసున్నములో నూరి వాపునకు రాయుము.

లేక జిల్లేడాకుపసరు దుష్టుపాకుపసరు వెన్నపూస, పసుపు కలిపి ఆ వాపు భాగమునకు పూయుము.

లేక వేడ ఉడికించి గోరువెచ్చనిది 5, 6 పర్యాయములు కొట్టవలెను.

—♦ అన్ని వాపులకు ఆంగ్లేయ చికిత్స ♦—

గట్టిగా నుండు వాపులకు పొక్కు మందులు వేసిన తగ్గును. లేక టర్పెంటైను అప్పుడప్పుడు వేయుచు వేడికాపులు వేయు చుండిన యెడల తగ్గును. మెత్తని వాపులలో నీరున్నచో తీసి తగిన చికిత్స చేయవలెను. ఇటువంటి కేసులలో శస్త్రము చేయవలసి వచ్చినపుడు మీ తాలూకా ఫిర్కా వెటరినరీ డాక్టర్ల సలహాలను తీసికొనుడు.

—♦ హోమియో పతిక్ చికిత్స ♦—

అన్ని వాపులకు రూస్టాక్సు అను మందును దినమునకు మూడు పర్యాయము లిచ్చుచు దానిని లోషనుగా చేసి పైకి కూడ వాడ వచ్చును. లేక ఆర్నికాను వాడవచ్చును.

—♦ అర్లుపెరుగుట (Pharyngeal Polypus) ♦—

స్వభావము (Causes)

పశువుగొంతుకద్వారము మొదలు దవడలవరకు ఒక విధమైన మెత్తనిముండ్లుండును. వీనినే అంగిటముండ్లందురు. అంగిటలో ఒకవిధమైన పొరయుండును. జీర్ణకోశము తగినంత పనిచేయకగాని, జలుబువలనగాని లేక ఆహారలు ఏ కారణముచేతనైన విస్తరిల్లుటవలనగాని ఒకవిధమైన ముండ్లేర్పడును. ఈ ముండ్లు తెలుపురంగుగను, మరికొన్ని నలుపురంగు

గను నుండి నిక్కబొడుచుకొని సూదులవలె నుండును. ఈ ముండ్లకు సరియైన చికిత్సచేయనిచో పశువుయొక్క గొంతు భాగము వాచి ఎక్కువ బాధచేయును.

లక్షణములు (Symptoms)

పశువు మేతమేయునపుడు చాలా బాధపడుచుండును. మేత నెమరుకూడ మానును. నాలుక లావుబారియుండును. మేతతినలేక అప్పుడప్పుడు క్రిక్కుచుండును. ఒకవిధమైన జిగురు నోటినుండి వెలువడుచుండును. పశువు మూతివిరచుచుండును. వ్యాధి ముదిరినకొలది పశువు విచారముగా నుండును.

చికిత్స

అంగిలిలో నున్న ముండ్లను కత్తెరచే కత్తిరించవలెను. సామాన్యమైన కత్తెరలు పనికిరావు. పశుచికిత్సాలయములో నుండు కత్తెరలు చాలామంచివి. కత్తిరించుటకు పూర్వము పటికపొడి ఆముండ్లకురాసి కత్తిరించవలెను. నెత్తురుకారినను భయపడనవసరములేదు. కత్తిరించునపుడు చాలా జాగ్రత్తగా కత్తిరించవలెను. తెలిసి తెలియని వైద్యులు కత్తిరించిన యెడల నాలుకగాని, దవుడలభాగపు మాంసముగాని తెగిపోవును. కాబట్టి చాల జాగ్రత్తగా కత్తిరించవలెను. ఎక్కువ పొడుగుగా పెరిగినముండ్లుగాని, మొద్దుబారియుండు ముండ్లుగాని కత్తిరించవలెను. చిన్నవి కత్తిరించకపోయినను కష్టములేదు.

మన స్వదేశీయవైద్యులు వడ్లుదంపి చేటలోవేసి చెరగ కుండ కొంచెముఉప్పుకలిపి రెండు మూడుపూటలు ఆముండ్ల మీదవేసి తోముదురు. కాని కత్తిరించినంత దృఢముగా ఈ చికిత్సకులొంగవు.

—♦ నాలుకసేర్లు (Tongue Disease) ♦—

స్వభావము (Causes)

ఈవ్యాధికూడ పాడి పశువులకు తరచుగా వచ్చుచుం డును. నాలుకకు దెబ్బ తగులుటచేతగాని, ముండ్లగడ్డి తినుట చేతగాని, నాలుక కోసికొనిపోవుట చేతగాని, పొదుగునకు జబ్బుచేయుటచేతగాని పొదుగుతగ్గి పాలుతక్కువగా నిచ్చుట చేతగాని, ఎల్లప్పుడు తవుడు జనపకట్టలు ఎక్కువగా మేపుట చేతగాని, చలిగాలి సోకుటచేతగాని, గొప్పవర్షములకు తడి యుటచేతగాని ఈవ్యాధి కలుగును. ఈవ్యాధికికూడ అనేక ఆయుర్వేద చికిత్సలు చేయుదురుగాని సామాన్యముగా లొం గదు.

—♦ లక్షణములు (Symptoms) ♦—

ఆరంభములో జ్వరముండును. వెనుకకాళ్ళు కొన్నిపశు వులు పట్టివేయును. పొదుగును ఒత్తినయెడల తన్నును. పాలు తక్కువగా నిచ్చుచుండును. అప్పుడప్పుడు నోటివెంట చొంగ పడుచుండును. వ్యాధిముదిరినకొలది పశువు మేత తినజాలదు. దాహ మెక్కువగుచుండును. ఆహారనాళముకూడ నొప్పిగా నుండవచ్చును. దెబ్బతగిలిన భాగము ఎఱ్ఱగాకంది యుండ

వచ్చును. వ్యాధిముదిరినకొలది పాలెండిపోయి పశువు క్షీణించి మరొక వ్యాధికిలోనై పశువు మరణించును. నాలుకలావై మొద్దుపారియుండును. దానిని నటునిటు కదల్చలేదు. నాలుక యెక్కువగా వాచినయెడల వ్యాధికుదురుట కష్టము. ఈవ్యాధి తగిలినపశువునకు తవుడు చిట్టు విస్తారముగా మేపరాదు. జనప కట్టలు వేయరాదు. తదితర దాణాదినుసులు వాతముచేయునవి పెట్టరాదు.

— చికిత్స —

పశువు నాలుకయెత్తి పరీక్షించినయెడల క్రిందిభాగ మున రెండు నెత్తురు నరములు పైకితేలియుండును. అవి నలుపురంగుగానుండును. వానిలో చెడునెత్తురుండును. ఆనెత్తు రుండుటచే సరిగా పశువు పాలీయదు. కాబట్టి పశువును పడగొట్టి నాలుక క్రిందనుండు చెడురక్తనాళములను సూదితో గ్రుచ్చి వేయగనే నలుపురంగుగల నెత్తురుకారును. ఆనెత్తురుకారిన తరువాత పటికపొడి అద్దవలెను.

లేక

తిప్పతీగె- 4 తు	పిప్పళ్ళు- 2 తు
వేపచెక్క- 4 తు	కటకరోహిణి- 2 తు

రెండుసేర్ల నీటిలోవేసి కాచి అప్పుడప్పుడు పుక్కిలింపు చేయించుచుండవలెను.

లేక

మైలతుత్తపులోషనుచే అప్పుడప్పుడు కడుగుచుండవలెను. ఈవ్యాధికికూడ అప్పుడప్పు డీదిగువమందు లీయవలెను.

చేదు జీలకర్ర - 2 తు. మిరపకాయపొడి - 1 తు. వేడినీరు అర్ధసేరు కలిపి త్రాగించవలెను. నాలుగు దినముల కొకసారి ముల్తాన్ ఇంగువ - 1 తు. వేడినీరు - అర్ధసేరు కలిపి త్రాగించవలెను.

—♦ బుడ్డకొట్టుట ♦—

సాధారణముగా మనదేశములో గిత్తలకు రెండు సంవత్సరములు మొదలు అయిదు సంవత్సరములలోపుగా, అనగా 2 పండ్లు మొదలు 6 పండ్లు వచ్చునప్పటికిగాని బుడ్డకొట్టరు. గిత్తకు బుడ్డకొట్టునప్పుడు త్రాడుగట్టి క్రిందకు పడద్రోసి వృషణములను గట్టిగాపట్టుకొని దానిపైనున్న నరమునుచేతితో మెల్లగా క్రిందికిజారతీయుదురు. తర్వాత వృషణముల పైభాగమున నొక రోకలియు క్రిందిభాకమున నొక రోకలియుపెట్టి వృషణముల పైభాగమున గట్టిగానొక్కి రెండవనరమును, కడుపులోనికి త్రోయుదురు. తరువాత పైనున్న నరమును రోకళ్లమధ్యనుంచి వృషణములలోనికిజారతీసి క్రిందకొట్టెదరు. అంతట వృషణములలోని మూలపదార్ధము పిండివలెనగును. తరువాత రోకళ్లుతీసి వృషణములకు ఆవుపేడ పసుపుకలిపి రాచెదరు. వెంటనే కోడిగుడ్లు, పాలుపెట్టుదురు. పొగరుబోతు గిత్తలకు రెండుముక్కుల మధ్యనున్నకండను లావుగాకుట్టి

దానిగుండ ఒక అంగుళముతాడు ముక్కలోదూర్చి కొమ్ము లకుగట్టెదరు. ఇందుచే గి త్తపొగరుతగ్గును. 10, 15 దినముల కెల్ల పశువు ఆరోగ్యముగానుండును.

కాని యిప్పటి పరిస్థితులననుసరించి పశువులకు బుడ్డలు సరిగాకొట్టకపోవుటవలన ఆ భాగమువాచి పుండై మరల వెట రినరీ ఆసుపత్రులకు తీసికొనిపోవుచున్నారు. కాబట్టి లోపలి పలుకంతయు పూర్తిగా నలుగునట్లు కొట్టినచో ఆవులమీదికి పోజాలదు. వృషణముల పై భాగముబ్బి 10, 15 దినములలో దానిలోపలిపలుకంతయు జీర్ణమై తిత్తిమాత్రమే వ్రేలాడు చుండును. బుడ్డకొట్టినతరువాత ఇరువదిపాళ్ల నేతిలో 1 పాలు కార్బాలిక్ ఆసిడ్నుకలిపి కొన్నిదినములు ఆ పుండుమీద వేసిన నెమ్మదియగును. బుడ్డకొట్టుట అరగంట పట్టును.

—♦ ఒర్డోజీ మాస్కు లెటరు. ♦—

ఇదియొక పెద్ద పట్కారువలెనుండును. ఇది వెటరినరీ ఆస్పత్రిలలో నుండును. దీని పిడివద్ద కొద్దిబలము నుపయో గించిన ఎక్కువబలముగా నొక్కునట్లు యేర్పాటు చేయబడి నదిగ నుండును. ఇది మూసినపుడు నొక్కుటకు ఏర్పాటైన భాగములు ఒకదానికి ఒకటి సందులేకుండా కలిసికొని యుం డును. అందువలన వీటిసందున ఏమియుంచినప్పటికి అది యం తయు నలిగిపోవును. దీనివల్ల ఒక్కొక్కసరమున నిమిషమా త్రము నొక్కుటచేత గుల్లలు హరింఛుకొనిపోయి జంతువులు నపుంసకత్వమును పొందును. ఈ ఆపరేషను అయినతరువాత

ఏవిధమైన చికిత్సయు అవుసరములేదు. పశువులలో ఈ ఆపరేషన్ విత్తులు తీయకుండగను, నెత్తురు రాకుండగను చేయవచ్చును. ఈ పనిముట్టుచే వృషణములదగ్గరనున్న నరములు నొక్కినప్పుడు టప్ మను శబ్దము వినబడును. తరువాత బోరిక్ ఆయింటుమెంట్ గాని సల్ఫర్ ఆయింట్‌మెంటు గాని రాచి విడిచిపెట్టుదురు. తరువాత ఒకటిరెండు దినములువాచి క్రమేణ తగ్గును. ఈపశువులకు జ్వరముగాని మరియొక బాధకాని కలుగదు. కనుక వెంటనే మందలో కలుపవచ్చును. కాని యీ ఆపరేషను చేయించుటవలన పశువు బుడ్డకొట్టినంత బలము గలదిగా నుండదని అనేకమంది రైతులు చెప్పిరి.

కాని బుడ్డకొట్టుట ఒక అరగంట పట్టును. ఈ పనిముట్టుచే నొక్కినచో రెండు నిమిషములు పట్టును. బుడ్డకొట్టిన జంతువు కొన్నివారములు వాపువల్ల బాధ పొందును. చాలకాలము వరకు వాపు తీయక గడ్డకట్టి మానుటకు ఎక్కువ కాలము పట్టును. పైపనిముట్టుచే చేసిన, వాపు కొద్దిగా నుండును. ఆ వాపు ఒకటి రెండు దినములలో తగ్గును. బుడ్డ కొట్టినపుడు జంతువు పడు బాధ చూడలేము కాని యీ పనిముట్టు వలన కలుగు బాధ చాల తక్కువ.

గిత్తకు బుడ్డకొట్టకుండ నపుంసకత్వము లేకుండ జేయుటకు చికిత్స మన రైతులు, గిత్తలు మొదలగు వాని బీజములను నలుగ గొట్టుట కత్తిచే తీసివేయుట మొదలగు పనులు మానివేయు చున్నారు. కాని యిట్టి శ్రమ లేకయే ఔషధ ప్రయో

గముల వలన వానికి నపుంసకత్వము గల్గింప వచ్చునని పశు సంబంధమైన యూనాని వైద్యమునందు జెప్పబడి యున్నది.

ఆవు కొవ్వు పావుశేరు చక్కెర పావుశేరు

కలిపి రెండు గడియల పొద్దెక్కిన తరువాత తినిపించ వలెనని ఒక గ్రంథములో వ్రాయబడి యున్నది.

కొమ్ములువిరుగుట (Fractured horns)

పశువుకొమ్ములు అప్పుడప్పుడు విరుగుచుండును. ఇతరపశువులతో పోట్లాడుటవలనను, ఎత్తునుండి పల్లమునకు బండ్లుకట్టి తోలుటవలనను, కొమ్ములకు హాని కలుగుచుండును. కొమ్ము కదలినపుడును, పై తొడు గూడినపుడును, అసలుకొమ్ము యథాప్రకారముగానేయుండి లోపలిభాగము ఎఱ్ఱగాను, పచ్చిగాను, కనుపడుచుండును. కొమ్ము అడుగుభాగమువరకు విరిగినయెడల మానుట దుర్లభము. ఎందుచేతననగా లోపలికొమ్ముభాగము నకుకూడ దెబ్బతగిలి చూచుటకు భీతిగానుండును. కొమ్ము క్రిందనుండు పుఱ్ఱెరంధ్రములలోనికి రక్తము విశేషముగా ప్రవహించి అపాయము కలిగించును. ఆ భాగము కదలుటకు వీలుండదు. చేతితో నెంతతాకినను నొప్పికలుగును. విరిగినభాగము పట్టుకొనవలసినపుడుమాత్రము మెల్లగా పశువునకు బాధ కలుగకుండునట్లు పట్టుకొనవలయును. పశువుచే ఎక్కువగా పనిచేయింపరాదు.

చికిత్స

కొమ్ము తొడుగూడినపుడు ప్రతిదినము ఫినైలు ద్రావ

కముచేగాని, కాచిచల్లార్చిన శుభ్రమైన నీటిచేగాని, ఆభాగము కడిగి, గుడ్డతోగాని, దూదితోగాని, పీచుతోగాని, తుడిచి, తారుగాని, ఫెర్రించివార్నీసుగాని, టింక్చర్ అయోడిన్‌గాని రాయుచుండవలెను. క్రొత్తతొడుగు పుట్టువరకు పశువును కాడికట్టి పనిచేయింపరాదు. లేక తొడుగూడినప్పుడు వేడి నీటిలోకడిగి వెంట్రుకలు తెచ్చి బలుసాకు పసరులోముంచి కొమ్ము ఊడిపోయిన భాగమందు గట్టిగాచుట్టి కట్టుకట్టవలెను. గాని కొమ్మువిరిగినదానికి ఈ చికిత్స యెంతమాత్రము చేయరాదు.

అట్లు చేసినచో కొమ్ము చీముపట్టి మాదలో జేరును. కొమ్ము విరిగినతరువాత రెండుమాసములవరకు తగుచికిత్స చేయనిచో మెదటికిరింద పురుగులుచేరి కొమ్మును తినును. ఇటువంటి సమయములో కొమ్ము నెమ్మదియగుట కష్టము. కొమ్ము అడుగు భాగము విరిగినయెడల సాధ్యమైనంత త్వరలో ఆభాగము దగ్గరకు చేర్చవలయును. ఇట్లు చేర్చుటకు ముందు ఫినైల్ ద్రావకములోగాని ఇదివరకు చెప్పిన తదితరలోషన్సులోగాని శుభ్రముగా కడుగవలెను. తరువాత విరిగినభాగమును దగ్గరగాచేర్చి కట్టుకట్టవలెను. ఆకట్టుపైన తారురాచి దానిపైన గట్టిగా మరియొకగుడ్డను చుట్టవలయును. ఈగుడ్డను మూడు వారములవరకు నుంచవలయును. పశువుచే పనిచేయించరాదు. కొమ్ము ఎంత మందముండునో ఆభాగమంతయు విరిగి తొడుగు కదలుచుండినయెడల దానిని బాగుచేయుట దుర్లభము. విరిగినంతవరకు వాడియైన కత్తిచేగాని ఇనుపరంపముచేగాని

జాగ్రత్తగా అనుభవముగలవారిచే కోయించవలెను. అప్పుడు రక్తము అగుట చాలకష్టము. అందుచే మంచినూనెలో వెల్లుల్లి పాయలువేసి కాచి గోరువెచ్చనిది గుడ్డకు పట్టించి ఆరక్తము మీాద వేయవలెను. లేనిచో ఎన్ని చికిత్సలు చేసినను లాభము లేదు. లేక చన్నీటిగుడ్డలు గట్టిగా చుట్టవలెను. అంతకు ఆగ నిచో గట్టిరేగడిబంకమట్టి తెచ్చి ఆరక్తనాళములపై నొక్కి పట్టిన తగ్గును. ఒక అరగంటసేపుంచి తీసివేసి మట్టిలేకుండా శుభ్రముగా లోపను నీటిచేకడిగి బోరిక్ ఆసిడ్ పొడి ఎక్కు వగావేసి కట్టుకట్టవలెను. ఈకట్టు 20 దినములవరకు విప్ప రాదు. ఈగలను మూాగనీయరాదు.

మరికొందరు గోరోజనపుపొడి ఆగాయముమీాదవేసి యెర్రగాకాలిన ఇనుపముక్కను అంటించుదురు. వెంటనే రక్తముకారుట ఆగిపోవును.

షరా:—కొమ్మునకు చికిత్సచేయునపుడు కట్టుగుడ్డలు, మందు దగ్గరనుంచుకొని చికిత్సచేయవలెను. పశువును పడగొట్ట వలసినపుడు జాగ్రత్తగా పగ్గములుకట్టి 5, 6 గురు మను ష్యులు పట్టుకొని నెమ్మదిగా పడవేయవలెను. లేనిచో కొన్ని పొగరుబోతుపశువులు గభాలున నేలమీాదపడును. అట్లు పడిన యెడల రెండవకొమ్ముగాని, తదితరఅవయవములుగాని విరుగ వచ్చును. పైబాధకంటె ఈబాధ ఎక్కువ. అనేక పశువులు ఇటువంటి సమయములలో కాళ్లు రెల్లపోవుట, జెబ్బకుడక జారుట, రొమ్మునొప్పి మున్నగు వ్యాధులకు పాలగును. ఎద్దు పడినతరువాత చెవులు మెలికలుపడకుండ తీయవలెను.

—♦ వైరూప్య (Allopathic) వైద్యము ♦—

పైతోడు గూడినప్పుడు విరిగినప్పుడు వైట్‌లోషనును వాడుట చాల మంచిది. తదుపరి లోషనులచేకడిగి కార్బాలిక్‌ఆయిల్‌గాని, అయిడోఫారంగాని తదితరమందులుగాని వేయుచుండవలెను. విరిగిన ఆరుమాసములవరకు తగినచికిత్స చేయనిచో మాదగానై నెమ్మదికాదు.

—♦ సారూప్య (Homoeopathic) వైద్యము ♦—

ఆర్నికాలోషను కట్టుకట్టవలెను.

కొమ్ముచిగురు విరిగినపుడు టింక్చర్‌ఆర్నికాను మొంటానాను కలిపి రక్తము ఆగువరకు వాడవలెను.

లోపల జ్వరమున్నయెడల అకోనిటంనాప్, ఆర్నికా మొంటానాను ఒకటి తరువాత నొకటి మూడుగంటలకొకసారి ఈయవలెను.



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA125B117
పుస్తకం పేరు	శస్త్రవైద్యము
తారీఖు	30/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	107
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	iii,84
లేని పేజీలు	NO
తయారు చేసినది	Vedavathi
పేజీలు విడదీసినది	Vedavathi
స్కాన్ చేసినది	S.Lakshmi
పరీక్ష చేసినది	ROHITH
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good.